



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 11, మార్చి 2026


# 'పొంగులేటి' చెప్పారంటే.. చేసినట్లే!

- భూదాన్ నిర్వాసితుల కన్నీరు తుడిచేందుకు సిద్ధమైన మంత్రులు.. నేడే పట్టాల పంపిణీ
- ఇచ్చిన గడువు కంటే నాలుగు రోజుల ముందే 'వెలుగుమట్ల' బాధితులకు విముక్తి
- 311 మందికి పట్టాలు మరియు ఇందిరమ్మ ఇల్లు.. మరో 101 మందికి ఇంటి నిర్మాణ పత్రాలు



2 లో..

**తన మాటే శాసనం కాబోతున్న శుభదినం.**

**ఖమ్మం ,సూర్య బ్యూరో :** "మార్చి 15లోపు మీకు పట్టాలిస్తాం.. అండగా ఉంటాం" అని వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన హామీ అక్షర సత్యం కాబోతోంది. మాట ఇస్తే మడమ తిప్పని నేతగా పేరున్న ఆయన, తాను విధించుకున్న గడువు కంటే నాలుగు రోజుల ముందే బాధితుల కష్టాలను తీర్చేందుకు సిద్ధమయ్యారు. నేడు (బుధవారం) సాయంత్రం 4 గంటలకు ఖమ్మం ఐడీఓసీ వేదికగా భూదాన్ నిర్వాసితుల కళ్లలో ఆనందాన్ని నింపేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

# పద్మవ్యూహమా?
## పరిపాలనా లోపమా?

- కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యల నిర్మూలన శూన్యం..!
- చలాన్ల కోసం పోలీసుల తాపత్రేయం
- చలనమే లేని "కార్పొరేషన్" యంత్రాంగం..!
- పాలకులకు సైతం పట్టదా..? ఊరంటే గిట్టదా..?



**కొత్తగూడెం క్రైమ్, సూర్య మేజర్ న్యూస్**
అడుగు తీస్తే అడుగు వేయలేని పరిస్థితి.. సైకిల్ దూరని సందు సైతం కానరాని దుస్థితి.. రోడ్లన్నీ వెడల్పు.. వ్యాపారస్తుల కోసం చేశారు కుదింపు.. వేల సంఖ్యలో వాహనాల రద్దీ.. వందల సంఖ్యలో పాదచారులకు ఇబ్బంది.. దక్షిత లేని పాలకులు ఒకవైపు..



2 లో..

# విద్యార్థినీల అస్వస్థతపై గోప్యత

- తప్పును తల్లిదండ్రులపై నెట్టేందుకు కుటిలయత్నం
- 32 మందికి ఫుడ్ పాయిజన్..
- నలుగురికే అని బుకాయింపు
- నాణ్యతలేని ఆహారం వల్లనే అస్వస్థత






2 లో..

## మార్చి 12న ప్రజా ప్రతినిధులకు
# శిక్షణ కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- శిక్షణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై
- సీఎస్ నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



2 లో..

**ఖమ్మం ,సూర్య బ్యూరో :** మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు వంటి ప్రజా ప్రతినిధులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.



# సాయిస్ఫూర్తి లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**66 మందిలో 17 మంది విద్యార్థుల ఎంపిక.**



2 లో..

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని బి గంగారం గ్రామం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్మెంట్లో ప్రతిభచాటారు . చెన్నైకు చెందిన నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్లో కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

# పద్మవ్యూహమా?



"సూర్య మేజర్ న్యూస్ " సంధించిన అక్షర గుళిక..!కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది. ముఖ్యంగా పెద్ద బజార్, రైతు బజార్, గణేష్ టెంపుల్ పరిసరాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి రోడ్లు సన్నగా ఉండటం, రోడ్ల పక్కన వాహనాలు అడ్డంగా పార్క్ చేయడం, అలాగే వ్యాపార సంస్థల ముందు నిలిపిన బండ్లు కారణంగా ట్రాఫిక్ పూర్తిగా గందరగోళంగా మారుతోంది. ప్రత్యేకంగా పీక్ అవర్స్ సమయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. ఒకసారి ట్రాఫిక్ జామ్ అయితే వాహనదారులు బయటపడేందుకు చాలా సమయం పడుతోంది. ప్రజలు ఈ పరిస్థితిని "పద్మవ్యూహం" లాంటి ట్రాఫిక్‌గా అభివర్ణిస్తున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాల్సిన పోలీసు అధికారులు, ట్రాఫిక్ క్లియర్ చేయడం కంటే చలాన్లు విధించడంపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం స్కూళ్లకు వెళ్లి, రావాలన్న భారీ వాహనాలు అడ్డుగా ఉంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. పార్కింగ్ సెల్లార్లు లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ లు, బ్యాంక్ లు పుట్టుకు వస్తున్నాయి. దీంతో గణేష్ టెంపుల్ ఏరియా, పెద్ద బజార్ ఏరియాల్లో వాహనాలను ఇష్టారాజ్యంగా పార్క్ చేసి వెళ్లిపోతున్నారు. పట్టణంలో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్తగూడెం పట్టణం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ గా అవతరించినప్పటికీ పట్టణ ప్రగతి మాత్రం అంతంత మాత్రం గానే ఉంది. ట్రాఫిక్ సమస్యలపై మున్సిపల్ అధికారుల దృష్టికి అదేవిధంగా ట్రాఫిక్ పోలీసుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం ఆ తర్వాత పట్టించుకోకపోవడం జరుగుతూనే ఉంది. ట్రాఫిక్ రద్దీగా ఉండే పెద్ద బజార్, చిన్న బజార్, రైతు మార్కెట్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఏరియా ప్రాంతాలలో పార్కింగ్ కోసం సరైన ఏర్పాట్లు చేసి ఆ విషయాన్ని వాహనదారులకు సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటే తప్ప కొత్తగూడెంలో ట్రాఫిక్ ట్రబుల్స్ తప్పేలా లేవు. పెద్ద బజారు చిన్న బజార్ గణేష్ టెంపుల్ ఏరియా రైతు బజార్ తదితర ప్రాంతాలలో కొంతమేరకు రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు అధికారులు ముందడుగు వేసినప్పటికీ ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఏమో గాని ఆ ప్రక్రియ కూడా ఆగిపోయింది. కొత్తగుణం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు కేవలం వాహనదారులకు పై చలాన్ల భారం వేయడానికి మాత్రమే ఉన్నట్లుగా పని చేస్తున్నారని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని లేకపోతే పెద్ద బజార్, రైతు బజార్, గణేష్ టెంపుల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ మరింత పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ఇబ్బందులు ఉన్న ట్రాఫిక్ ట్రబుల్స్ పై కార్పొరేషన్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు మునుముందు ఏ చర్యలు తీసుకుంటారో కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది.

# 'పొంగులేటి' చెప్పారంటే.. చేసినట్లే!



**మాట ఇచ్చారు.. ముందే నెరవేరుస్తున్నారు**

దళారుల ఉచ్చులో చిక్కి, గూడు కోల్పోయి, చీకట్లో మగ్గుతున్న వెలుగుమట్ల బాధితుల సమస్యను మంత్రి పొంగులేటి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇటీవల జరిగిన ముఖాముఖిలో వారి గోడును విని చలించిపోయిన ఆయన, వెనువెంటనే అధికారులను రంగంలోకి దింపారు. రాజకీయాలకు తావులేకుండా, అత్యంత పారదర్శకమైన సర్వేను పూర్తి చేయించి, నిజమైన నిరుపేదలను గుర్తించారు. బుధవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా మంజూరు పత్రాలను అందజేయనున్నారు.

**ఒకే వేదికపై రెట్టింపు ప్రయోజనం**

మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో బాధితులకు కేవలం స్థలమే కాకుండా, ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం కూడా మంజూరైంది. ఈ ప్రక్రియలో భాగంగా 311 మందికి ఇంటి స్థలం లేని వారికి 'పట్టా'తో పాటు 'ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం' ఇస్తారు. 101 మందికి ఇప్పటికే స్థలం ఉన్న వారికి నేరుగా 'ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం' అందజేస్తారు. మొత్తంగా 412 కుటుంబాలకు రేపటితో శాశ్వత గృహ యోగం కలగబోతోంది.

**దళారీ వ్యవస్థకు చెక్.. పేదలకు అండ**

పేదల రక్తం తాగే దళారీ వ్యవస్థపై మంత్రి పొంగులేటి ఉక్కుపాదం మోపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, లంచాలకు తావులేకుండా నేరుగా మంత్రులే బాధితుల చేతికి పట్టాలు ఇస్తుండటం జిల్లా చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఇచ్చిన మాట కంటే ముందే బాధితులకు న్యాయం చేస్తుండటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# విద్యార్థినీల అస్వస్థతపై గోప్యత



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న 32 మంది విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ ఐన విషయాన్ని స్కూల్ వార్డెన్,ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. నాణ్యత లేని మాంసం ద్వారానే ఫుడ్ పాయిజన్ ఐన నిజాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు చేసి..చివరకు విద్యార్థినీల తల్లిదండ్రుల పైనే తప్పుడు ప్రచారం చేసిన స్కూల్ సిబ్బంది అందరిపైనా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నారు. సుమారు ముప్పై మందికి పైగా ఫుడ్ పాయిజన్ కావడంతో నలుగురికి మాత్రమే ఫుడ్ పాయిజన్ అయ్యిందని ఉపాధ్యాయులు సైతం అధికారులను, విలేకరులను బుకాయించి తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చివరకు విఫలమయ్యాయి. ఆదివారం వడ్డించిన మటన్ తిన్న పిల్లల్లో కొందరు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో స్థానిక వంద పడకల ఆస్పత్రికి తరలించారు.కానీ మటన్ తినడం వల్లనే ఫుడ్ పాయిజన్ అయిన విషయం ఎక్కడ బయటపడుతుందో అని పిల్లల తల్లిదండ్రులు తెచ్చిన ఆహారం తినడం వల్లనే ఇలా జరిగిందని వాళ్లకు వాళ్లే ప్రచారం చేసి వారిని నేరస్తులను చేసిన ఉపాధ్యాయుల ప్రయత్నం దారుణమనే చెప్పాలి.హాస్టల్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నిశీచిన అధికారులతో పాటు ఇంటిలిజెన్స్ వారిని కూడా అనుమతించకపోవడం పట్ల కూడా అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ముందు నలుగురు విద్యార్థినీలకె ఫుడ్ పాయిజన్ అని బుకాయించిన హాస్టల్ సిబ్బంది స్కూల్ లోపల సుమారు ముప్పై మంది పిల్లలకు కూడా వాంతులు, కడుపునొప్పి అని వైద్యులచే చికిత్స చేయించారు.కానీ సోమవారం రాత్రి మళ్లీ మరో 11 మంది అస్వస్థతకు గురి కావడంతో హుటాహుటిన వంద పడకల ఆస్పత్రికి తరలించారు.కొంతమంది విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ అయిన విషయాన్ని కనీసం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోగా తల్లిదండ్రులు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో ఆందోళన చెందారు. మొత్తం ఆస్పత్రిలో 17 మంది చికిత్స పొందగా..మరో 15 మందికి హాస్టల్ లోనే వైద్యులు చికిత్స చేశారు. హాస్టల్లో వండి వడ్డించిన మాంసం వల్ల జరిగిన ఫుడ్ పాయిజన్ విషయాన్ని పక్కకు పెట్టి తమ తప్పులు బయటపడకుండా తల్లిదండ్రులపై నిందలు మోపి పిల్లల అస్వస్థతకు కారణమైన వార్డెన్,ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని సస్పెండ్ చేయాలని నాసిరకపు మాంసాన్ని సప్లై చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

**–విద్యార్థినిల ఆరోగ్యాన్ని పరిశీలించిన డిఎం అండ్ హెచ్ఓ**

మణుగూరులో విద్యార్థినీలు అస్వస్థతకు గురైన విషయంపై జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్ స్పందించారు. మంగళవారం స్కూల్లో , ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. పిల్లలు ఆరోగ్యం నిలకడగానే ఉందని ఆందోళన చెందవద్దని తెలిపారు.

# సాయిస్ఫూర్తి కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

ఈ విషయాన్ని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో కళాశాల నుంచి మొత్తం 66 మంది విద్యార్థులు పాల్గొనగా, కంపెనీ నిర్వహించిన ఆన్లైన్ రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్, మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా 17 మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎంపికైన వారిలో సీఎస్ఈ నుంచి 6 మంది, సీఎస్ఎం నుంచి 5 మంది, ఏఐ డీఎస్ నుంచి 4 మంది, ఈసీఈ నుంచి 2 మంది ఉన్నారు. ఎంపికైన విద్యార్థులు ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం పూర్తి అయిన వెంటనే చెన్నైలోని సంస్థలో సాఫ్ట్వేర్ ఇంజినీర్లుగా ఉద్యోగం లో చేరనున్నారు. వీరికి సంవత్సరానికి 5.3.4 లక్షల వేతనం అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ట్రస్టీ శ్రీమతి బండి అన్విద వర్చువల్గా విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో సబ్జెక్టు పరిజ్ఞానం మాత్రమే కాకుండా సాంకేతిక నైపుణ్యాలు కూడా అవసరమని చెప్పారు. విద్యార్థులు కళాశాలలో చదువుతున్నప్పుడే కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తూ క్యాంపస్ ప్లేస్మెంట్కు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ యాకూబ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి.వి. కృష్ణారెడ్డి, వివిధ విభాగాధిపతులు, ప్లేస్మెంట్ ఇన్చార్జీలు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# మార్చి 12న ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశంపై ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం సంబంధించి మినెట్ టు మినెట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పిఆర్ చట్టంపై ఇది వరకే శిక్షణ అందించినందున, దానికి కొంత సమయం కేటాయించి, మున్సిపల్ యాక్ట్ ముఖ్యమైన అంశాలు క్లియర్ గా తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా ఇంటారాక్టివ్ సెషన్ పెట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్య, వైద్య శాఖలో చేపడుతున్న చర్యలు వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వాటి అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపీఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డిఓ కె. శ్రీరాం, డిపిఓ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- మేయర్ మూడ్ గణేష్
- స్వయంగా డ్రైన్ పూడిక తీసిన మేయర్





**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)** – ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించి పరిష్కరించాలని కొత్తగూడెం కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్ ఆదేశించారు.మంగళవారం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 35,40,44,47 డివిజన్లలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పోరేటర్లు వీశంశెట్టి విశ్వేశ్వరరావు, అడుసుమిల్లి సాయిబాబా, నామా కీర్తి, గుర్రం వెంకటేశ్వర్లుతో కలిసి విస్తృతంగా పర్యటించారు. 44వ డివిజన్లోని శ్రీనగర్ కాలనీ, గాంధీనగర్ ప్రాంతాలతో పాటు 35వ డివిజన్లోని ఇందిరా ప్రియదర్శిని కాలనీ, జ్యోతినగర్ ప్రాంతాల్లో ఆయన ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైన్ వ్యవస్థను పరిశీలించడంతో పాటు స్వయంగా డ్రైవ్ పూడికను తీశారు. అదేవిధంగా మేడికుంట చెరువును కూడా పరిశీలించారు. 44, 39 డివిజన్ల మధ్యలో ఉన్న పెద్ద డ్రైనేజీ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షాలు, వరదల సమయంలో నీరు నిలిచి ఇళ్లలోకి చేరుతుందని స్థానికులు తెలపడంతో సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత శాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరాటి ప్రసాద్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, అన్నవరపు వెంకటేశ్వర్లు, వీశంశెట్టి పద్మజ, గొర్ల నరేష్, కొమ్మవరపు ఆదామ్, నవీన్, నామా పండు, యాకయ్య, గౌతమి కృష్ణ, కిన్నెర శ్రీను, ఆగరెడ్డి వెంకట్రెడ్డి, గూడపాటి నర్సింహారావు, నారపోగు రామయ్య, వెంకన్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండను సైతం లెక్కచేయకుండ డ్యూటే ప్రాణం అంటున్న పోలీస్ వినోద్



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )** –దక్షిణ అయోధ్యగా పేరు కాంచిన భద్రాచల పట్టణంలో శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. ఇటువంటి ఈ పుణ్యక్షేత్రంలో ఎంతోమంది స్వామివారు దర్శన భాగ్యం కోసం నిత్యం వస్తుంటారు. అటువంటి గోదావరి నది ఒడ్డున ఉన్నటువంటి భద్రాచలం పట్టణం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ అనే మూడు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ట్రై–జంక్షన్ ఉంది. అటువంటి జంక్షన్ నుండి నిత్యం రద్దీతో భద్రాచల పట్నానికి ఎంతోమంది వ్యాపార నిమిత్తం ఈ మూడు సరిహద్దు రాష్ట్రాల్లో ఉన్న భద్రాచలం పట్నానికి ప్రతి ఒక్కరు రాష్ట్రం దాటి అటు ఇటు నిత్యం వెళుతూ ప్రయాణం చేస్తుంటారు. అటువంటి భద్రాచలం పట్టణంలో డ్యూటీయే ప్రాణం అంటున్న ఒక్క ట్రాఫిక్ కానిస్టేబుల్ కథనం ఇది...ట్రాఫిక్ పోలీసులలో ఎంతో మందిని చూసి ఉంటారు కానీ ఈయనలో ఒక ప్రత్యేకత ఉంది. అది ఎండ తీవ్రత తీవ్రమైన ఎండలో (40సి పైగా) నిలబడి పని చేయడం, రోడ్డు భద్రతకు బాధ్యత వహిస్తూ, ట్రాఫిక్ సజావుగా సాగేలా చూస్తూ మరియు నిబంధనలను అమలు చేస్తూ. సుడులు తిరిగే ఎండలు, ట్రాఫిక్ కాలుష్యం మధ్య నిలబడి, ప్రాణాలను పణంగా పెట్టి విధులు ప్రధానంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు భద్రత, మరియు వాహనదారులకు సహాయం చేయడం, ట్రాఫిక్ నిబంధనలను పర్యవేక్షిస్తూ, ముందస్తు ప్రమాదాలను, రద్దీని నివారిస్తానికి ఎంతో కొంత కృషితో వాహన ప్రజలందరూ సమపాలనలో ప్రయాణం చేయడమే లక్ష్యంగా భావిస్తూ, హెల్మెట్ ధరించండి అంటూ రోడ్డుమీద ప్రయాణిస్తుంది ప్రజలకు ట్రాఫిక్ నియమాలను మరియు సూచనలు ఇస్తుంటాడు.ఇటువంటి విధులు నిర్వహిస్తున్న వినోద్‌కి ప్రతి ఒక్క ట్రాఫిక్ పోలీసులకు పట్టణ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## ఆదిత్య ఆకాడమీ బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం

### ఇల్లందు ప్రాంత పేద గిరిజన విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–ఆదిత్య ఉచిత మెడికల్ ఆకాడమీ బ్రోచర్ ను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆకడామీ అధినేత హేమవతి నీ అభినందిస్తూ పేద గిరిజన ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ,ఇల్లందు పరిసర ప్రాంత పేద గిరిజన విధ్యార్థులందరు కుడా ఎన్విటి, ఐఐటి, జేఈఈఎం, ఏఐఎన్ఎస్ ఉచిత కోచింగ్ సెంటర్ అవకాశాలను సద్వినియోగం చెసుకొవాలని పూర్తి సమాచారం కొరకు 8074441525 సంప్రదించాలని కొరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు టౌన్ పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్,ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్,నాయకులు మడుగు సాంబమూర్తి,కౌన్సలర్స్ రేఖ స్వరూప,రాధ కమల్ కోరి,చెనిగరపు శృతి,సొనిభాయ్ కోరి,నీరుడు ఉపేంద్ర,ఉల్లింగ విజయలక్ష్మీ,రంప రమ్య తదితర కాంగ్రెస్ నేతలు పాల్గోన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో 11,15 వార్డుల్లో శుభ్రపరిచిన కాలువలు



ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం మంగళవారం 11,15 వార్డ్‌లోని వెంగళరావు కాలనీ, 14వ నెంబర్ బస్తిలో స్థానిక 11,15 వార్డ్‌ల కౌన్సిలర్లు మొగిలి లక్ష్మి, సోనీబాయ్ కోరిల ఆధ్వర్యంలో పర్యావరణ పరిశుభ్రత మరియు తడి, పొడిచెత్త వేరుచేయు విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా 11,15 వార్డ్ లలో ఉన్న మంచినీటి, డ్రైనేజీ, వీధి లైట్లు, సింగరేణి క్వార్టర్స్ ఏరియాలో కార్మికులు ఎదుర్కుంటున్న దొంగల బెడద, కోతుల, కుక్కల బెడదను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో అతిత్వరలో వార్డుల్లోని సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో 11 వ వార్డ్ ఆఫీసర్ మమత ,15 వ వార్డ్ ఆఫీసర్ లావణ్య , మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి,ఆర్.పి ప్రణహిత, ఫయజ్,వార్డ్ కమిటీ సభ్యులు ఐజాక్, లోకేశ్, జేమ్స్, రాజు, శ్రీను, కమల్, సంపత్, కార్మికులు కృష్ణ, మీనా తదితరులు పాల్గొన్నారు.



## విడతల వారిగా ఇండ్లు మంజూరు. ఎమ్మెల్యే

టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ ప్రభుత్వం పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు విడతలవారీగా మంజూరు చేస్తుందని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మండల కేంద్రమైన టేకులపల్లి లో మంగళవారం తెలిపారు.టేకులపల్లి సీసీ రోడ్డు బజారులో దరావత్ దేవి ఈరు దంపతులు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న, నూతన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం దంపతులను శాలువాతో సన్మానించి వారికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులు గతంలో వారు నివసించిన ఇళ్ళను చూపించి, ఇపుడు తాము ఇందిరమ్మ ప్రభుత్వంలో కట్టుకున్న కొత్త ఇళ్ళు చూపించి సంతోషపడ్డారు.సొంతింటి కల నేరవేర్చిన ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ,హౌసింగ్ ఎఇ. గణేష్ , మూడు గణేష్, జాటోత్ కిరణ్, ధరావత్ కొక్య, భూక్యా ఉషా, రామకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, భద్రు, సంజయ్, లక్ష్మయ్య,సర్దార్, బానోత్ రవి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**
**-కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ**





బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.తనిఖీల సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలు, తరగతి గదులు, వంటశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటశాలలో భోజనం తయారీ విధానం, ఆహార పదార్థాల నిల్వ విధానం, పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న ఐస్‌క్రీమ్ డిస్క్ బండిని గమనించిన కలెక్టర్ అక్కడికి వెళ్లి విక్రయిస్తున్న ఐస్‌క్రీమ్‌లపై ఉన్న గడువు తేదీలను, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యతలేని లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయించరాదని స్పష్టం చేశారు. పాఠశాలలు, వసతి గృహాల్లో బయట నుంచి వచ్చే ఆహార పదార్థాలను అనుమతించకూడదని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులకు కూడా భోజనం అందించాలని ఆదేశించారు.అనంతరం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలను కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా తరగతి గదులు, మరుగుదొడ్లు, వంట షెడ్, వంట ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం కొన్ని ఆహార పదార్థాలు అందుబాటులో లేనివి గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తరగతి గదిలో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,పాఠశాలలో ఉన్న 30 మరుగుదొడ్లను రోజుకు మూడు సార్లు శుభ్రపరచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడంతోపాటు ఉదయం రాగి జావ, పల్లి పట్టు ఇవ్వాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని, ఆ సమయంలో వారికి తగిన స్నాక్స్ అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యా నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కెవికె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఉప సర్పంచ్ గుండె వెంకన్న ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత బాధ్యత సంబంధిత అధికారులదే

**-కలుషిత ఆహార ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు**
**-టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్**




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) - జిల్లాలోని విద్యాసంస్థలు, వసతి గృహాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్‌తో కలిసి జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు,ఆర్‌సీవోలు, ఇతర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా విద్యాసంస్థల్లో ఆహార భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై పూర్తి బాధ్యత సంబంధిత ఆర్‌సీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులదేనని స్పష్టం చేశారు. కలుషిత ఆహార ఘటనలపై వంటవారు లేదా వార్డెన్లపై చర్యలు తీసుకోవడం సరిపోదని, ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత ఆర్‌సీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా స్థాయి అధికారులపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల మణుగూరులోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కలుషిత ఆహార ఘటన దురదృష్టకరమని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రాథమిక సమాచారం ప్రకారం కొందరు విద్యార్థినులు తమ తల్లిదండ్రులు ఇంటి నుండి తీసుకువచ్చిన బిర్యానీ, మాంసాహార పదార్థాలు తీసుకోవడంతో అస్వస్థతకు గురైనట్లు వెల్లడైంది. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.పాఠశాలలు, వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన ఆహార భద్రత కమిటీ సభ్యులు ముందుగా వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన తరువాత మాత్రమే విద్యార్థులకు వడ్డించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యమైనది, పరిశుభ్రమైనది, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని విద్యాసంస్థలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

**-మండల ప్రత్యేక అధికారి అరుణ భారతి..**
**-మండలంలో సుడిగాలి పర్యటన చేసిన మండల ప్రత్యేక అధికారి..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)**-విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల ప్రత్యేక అధికారి,ఏడి విహెచ్ డాక్టర్ అరుణ భారతి అన్నారు. మంగళవారం ఆమె మండలంలో సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆమె ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకులం, కస్తూర్బా గాంధీ పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలుర గురుకులాన్ని సందర్శించారు.గురుకులాల్లోని వంటశాలల్ని, స్టోర్ రూమ్లు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకులం ప్రిన్సిపాల్ టి బాలరాజును హెచ్చరించారు. అనంతరం ఆమె పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను తనిఖీ చేశారు. ఆమెవెంట ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎంపీఓ షేక్ షాబ్నా, సర్పంచులు సున్నం నాగభూషణం, ఉపసర్పంచ్లు వేముల నరేష్ బాబు,మారగాని అశోక్, కార్యదర్శులు పఠన్ యూనిస్ ఖాన్, నరేష్, పీహెచ్సీ వైద్యాధికారి ప్రియంక, వైద్య నిపుణులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

**-ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు.**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని అశ్వరావుపేట డివిజనల్ ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ, ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేషన్ ప్రొఫెసర్ కె నాగాంజలి, కొత్తగూడెం కెవికె శాస్త్రవేత్త శివ, శరత్ చంద్ర వానాకాలం అనుకూలమైన పంటలు, సన్న వరి రకాలు, ప్రకృతి వ్యవసాయం, సమగ్ర వ్యవసాయం, పాడి పరిశ్రమ, తేనె తీగల పెంపకం, మామిడి, పామాయిల్ సాగు, తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యల పై శిక్షణ ఇచ్చారు. వరి సాగు అనంతరం పంట దుబ్బులు కాల్చవద్దని, భూమి స్వభావాన్ని బట్టి పంటలు సాగు చేయాలని, యూరియా వినియోగం తగ్గించాలన్నారు. సబ్సిడీ ద్వారా వచ్చిన వ్యవసాయ పనిముట్లను రైతులకు ఆత్మ కమిటీ చైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, అశ్వరావుపేట ఏడిఏ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి అనూష, ఏఈఓ ప్రశాంత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ప్రియదర్శిని విద్యార్థినుల విజయం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ మార్చ్ 11 :**
ఖమ్మం రూరల్ మండలంలో ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులకు బెంగళూరులోని వి స్టాండ్ 4 యూ సంస్థలో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌లుగా ఎంపికయ్యారు. వీరికి సంవత్సరానికి రూ.5 లక్షల వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు విద్యార్థినుల కృషిని అభినందించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయానికి కళాశాలలో నిర్వహిస్తున్న నిరంతర పర్యవేక్షణ, రెగ్యులర్ సి ఆర్ టి తరగతులు, సందేహ నివృత్తి తరగతులు మరియు అధ్యాపకుల ముఖ్యమైన పాత్ర కారణమని తెలిపారు. విద్యార్థులు నిరంతరం కష్టపడి చదివి ఉన్నత స్థానాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి నిర్వహిస్తున్న క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ తరగతులు, సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ, మాక్ ఇంటర్వ్యూలు, గ్రూప్ డిస్కషన్లు, ప్రోగ్రామింగ్ ప్రాక్టీస్ సెషన్లు వంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పొందడంలో ఎంతో సహాయపడుతున్నాయని, విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సమస్యల పరిష్కార




సామర్థ్యాలు ఎంతో అవసరమని పేర్కొంటూ, కళాశాల ఈ మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులను పరిశ్రమల అవసరా లకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నదని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇలాంటి విజయాలు విద్యార్థులకు మరింత ప్రేరణనిచ్చి భవిష్యత్తులో మరిన్ని సంస్థల్లో మంచి ఉద్యోగ అవకాశాలు పొందేలా దోహదపడతాయని, ఎంపికైన విద్యార్థిను లను అభినందిస్తూ, భవిష్యత్తులో వారు తమ ప్రతిభతో ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పరికరాలు పంపిణీ..చంద్రు ఫౌండేషన్..







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి మార్చి10ఊ సింగరేణి మండల పరిధిలోని, జిల్లా ప్రజా పరిషత్ కోమాట్లగూడెం కేజీబీవీ సింగరేణి, జిల్లా పరిషత్ పాఠశాల గేటకారేపల్లి, జడ్పీఎస్ఎస్ పేరుపల్లి ఏ హెచ్ ఎస్ మూలపోచారం, ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు" చంద్రు ఫౌండేషన్" స్థాపకులు భూక్య వీరన్న టీచర్ ఎంపీ యుపిఎస్ సూర్య తండా మంగళవారం పరీక్ష ప్యాడ్లు, పెన్స్,పెన్సిళ్ళను,స్కేల్, జ్యామెటరీ బాక్స్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ విద్య సంవత్సరం ఇప్పటి వరకు మొత్తం 250మందికి పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు కావలసిన మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ఈ పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించి, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరుని తీసుకొని రావాలని, ఉన్నత శిఖరాలను అధిరోదించాలని అయన తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి నటువంటి పేద విద్యార్థులకు చదువు కోసం మా ఫౌండేషన్ ద్వారా వారికి భవిష్యత్తులో ఆర్థిక సహాయాన్ని అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పేరుపల్లి గ్రామ సర్పంచ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు శారదా జాన్సీ సౌజన్య,మండల విద్యాధికారి జయరాజు లక్ష్మి ఆనంద్ పాఠశాల సిబ్బంది,చంద్రు ఫౌండేషన్ సభ్యులు రవి, రమేష్ ,భాను సీఈఓ వినోద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం లెక్చరర్ల ప్రచారం

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అడ్మిషన్స్ కోసం మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవీంద్రారెడ్డి సూచనల మేరకు డిగ్రీకళాశాల లెక్చరర్లు ప్రచారం నిర్వహించారు. స్థానిక ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రభుత్వ కళాశాలలోని సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి అరుణ మాట్లాడుతూ కళాశాలలో బీఏ, బీకాం,బీఎస్సీ జనరల్ మరియు కంప్యూటర్ కోర్సులు ఉన్నాయని తెలియజేశారు. వర్చువల్,డిజిటల్ తరగతి గదులు నైపుణ్యత కలిగిన అధ్యాపకులు, గ్రంథాలయం ఇతర వనరుల గురించి తెలియజేశారు. విద్యతోపాటు కాంపిటేటివ్ పరీక్షలకు ఉచితశిక్షణ, కళాశాలలో చదివిన విద్యార్థులకు వచ్చిన ఉద్యోగాలు, ఉపకారవేతనాలు, విశ్వవిద్యాలయంస్థాయిలో వచ్చిన గుర్తింపు తదితరాలను వివరిస్తూ ప్రచారంనిర్వహించారు. సాధారణంగా ప్రవేట్ విద్యా సంస్థలకు చెందిన సిబ్బంది ఇలా చేస్తుండటం చూస్తుంటాం. అయితే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం సరికొత్తగా ప్రయత్నిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు మధిర



ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది. ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో దోస్త్ కోఆర్డినేటర్ డా. ఎస్ ఇందిర, అధ్యాపకులు పి. శ్రీనివాసరావు, డా. కె రామకృష్ణ, డా.వి. నాగరాజు,కే.వెంకటేష్, పి లక్ష్మీనారాయణ, షేక్ ఇమ్రాన్క దత్తాత్రేయ, టీమాజి, వెంకటేశం, శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### :- ఎంపీఓ లక్ష్మీ రాజేశ్వరి





**వైరా రూరల్(సూర్య న్యూస్):-**
అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల ఎంపీఓ లక్ష్మీ రాజేశ్వరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గొల్లెనపాడు గ్రామంలో సర్పంచ్ ఆళ్ల వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఈ కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి ఉంచాలని, పెండింగ్ ఫైళ్లను క్లియరెన్స్ చేయాలని, వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ వీధుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె ప్రత్యేకంగా పర్యవేక్షించి మురుగు కాలవల్లో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చాందా శ్రీనివాసరావు,ఫీల్డ్ అసిసెంట్ కంచర్ల రవీంద్ర పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొండ కొడిమలో కొనసాగుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులు పర్యవేక్షించిన

### ఎంపీడీవో సక్రియా నాయక్



**వైరా రూరల్(సూర్య న్యూస్):-**
మండల పరిధిలోని కొండకొడిమ గ్రామంలో ఈనెల 6 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులు నిరంతరం కొనసాగుతున్నాయి. మంగళవా రం గ్రామ సర్పంచ్ జెర్రిపోతుల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను మండలం ఎంపీడీవో సక్రియ నాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారులకు ఇరువైపులా చెత్తంతా శుభ్రం చేయాలని కార్మికులకు సూచించారు. డ్రైనేజీల్లో పెరిగిపోయిన చెత్తను పూర్తిగా తొలగించేలా కార్మికులతో చర్యలు చేపట్టారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని పంచాయతీ అధికారులకు సూచించారు.

# అవుట్ సోర్సింగ్ డ్రైవర్లకు శిక్షణ తరగతులు నిర్వహించిన టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ఖమ్మం డిపోలో అవుట్ సోర్సింగ్ డ్రైవర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.. ఈ సందర్భంగా డ్రైవర్లకు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించే విధానం, ట్రాఫిక్ నిబంధనలు పాటించే అవసరం, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని అవగాహన కల్పించారు. అలాగే డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ప్రయాణికులు కోరిన చోట ఎక్కించుకోవడం, దింపడం ద్వారా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ గౌతమి, డిపో ఎంఎఫ్ ప్రవీణ్, డి ఐ అంజయ్య, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రంగంలో బీసీలు అగ్రస్థానంలో ఉండాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపల్ బీసీ కౌన్సిలర్ లకు సన్మానం.
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

ఇటీవల జరిగిన సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల నుంచి గెలుపొందిన బిసి కౌన్సిలర్లను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మంగళవారం నాడు సత్తుపల్లి వెంసూర్ రోడ్ లో గల జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ సంఘ కార్యాలయంలో మున్సిపల్ చెర్మన్ రెహానా బేగం కమల్ పాషా,తో పట్టుగా కౌన్సిలర్స్ విరివాడ అపర్ణ నాగభూషణశ్రీ, తోట సుజలారాణి, ఉప్పు నాగమణి, నసీమా షరీఫ్, దూదిపాల రాంబాబు, మౌలాలి, బెల్లంకొండ రాము, హకీమ్, మీర్జా భాషా, బందరు ఈశ్వర్ శరత్ చంద్ర, పరసా మానస రాము లకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డులు గాను 12 మంది బీసీ సభ్యులు ఉన్నారని సభలో మెజార్టీ బీసీ సభ్యులే ఉన్నందున ఏక అభిప్రాయంతో బీసీల అభ్యున్నతకు శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరినారు. పార్టీలు వేరైనప్పటికీ బీసీల రాజ్యాధికార ఉద్యమంలో ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దూస్సా వెంకటేశ్వర్లు , రజక సంఘం రాష్ట్ర నాయకులు తెలగారావు అప్పారావు,రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం,పయళ్ళ సాయి శ్రీనివాస్,కోమటి తిరుమల రావు,కందుకూరి మరేశ్వరరావు,గౌతమ్ పామర్తి నాగేశ్వరరావు గౌడ్ , వెంకటాచారి లతో పాట్టుగా వివిధ సంఘల నాయకులు,యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో): త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రత అత్యంత ముఖ్యమని, సంబంధిత



అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఎ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏ ఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ఎం. కిషోర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలకు కంప్యూటర్ అందజేసిన పరసా దంపతులు



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి, మార్చి 10)సింగరేణి మండల కేంద్రమైలో ని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పరసా పట్టాభి రామారావు విజయలక్ష్మి దంపతులు 20 వేల రూపాయలు విలువ చేసే కంప్యూటర్ను ప్రిన్సిపాల్ ఎన్. విజయ కుమారికి వితరణగా అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మల్లాది సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాది కార్తీక్ , విజయలక్ష్మిల సహకారం తో ఈ కంప్యూటర్ అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పర్స దంపతులను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ జీవితంలో విద్య ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఎంతోమంది విద్యార్థులకు తమ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం అందజేయటం సంతోషంగా ఉందన్నారు. తమ వంతు సహకారం కాలేజీకి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఒక మంచి భవిష్యత్తు లక్ష్యాన్ని ఎంచుకొని జీవితంలో ఉన్నత స్థానం పొందాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా శాఖలో విలీనం చేయాలి

## -ఉపాధ్యాయ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని నిరసన



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

మండలంలోని కేజీబీవీ ఉప్పల చలక నందు టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ ఎస్ ఏ ఉపాధ్యాయ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేజీబీవీ సమగ్ర శిక్షణ ఉద్యోగులు, ఎంఆర్సి నందు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసరావు మాట్లాడుతూ... కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే విద్యాశాఖలో విలీనం చేసి అప్పటి ప్రభుత్వ స్కేలును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం చాలీచాలని వేతనాలతో నిర్వహిస్తున్నామని కుటుంబ పోసిన కష్ట సాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ తీరమైన వేతనం భద్రత లేకుండా పనిచేయడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని సమాన పనికి సమాన వేతనం బేసిక్ పే వర్తింపచేయాలని కోరారు. వారి సర్వీస్కు రక్షణ కల్పిస్తూ రెగ్యులర్ చేయాలని హెల్త్ కార్డులు వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. కేర్ టేకర్ ని కూడా నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జి హనుమంతు, ఎస్ పుల్లారావు, టి రమేష్, కేజీబీవీ ఎస్ఓ వెంకటరమణ, ఎన్ అరుణ, బి రమేష్ సిసిటిపి ప్రకాష్, సీఆర్పీలు హుస్సేన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయండి

## :-వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్.





వైరా సూర్య ఆర్సి:-- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమ ంత్రివర్యులు ఎను ముల రేవంత్ రెడ్డి గారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక తొమ్మిదో వార్డ్ నందు క్లీనర్ గ్రీన్ లో భాగంగా ఇందిరమ్మ కాలనీలో మురికి కాలువలను తీపించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి కాలనీవాసులు చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ కాలనీలోని ప్రాథమిక పాఠశాల సందర్శించి పిల్లల హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులకు పరీక్షల్లో వచ్చిన మార్కుల పరీక్ష పేపర్లను పరీక్షించారు గౌరవ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ గారు మరియు మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ ఇందిరమ్మ కాలనీ వాసులపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఇందిరమ్మ కాలనీ పక్కనున్న వాగు వర్షాలు వచ్చి పొంగినప్పుడు ఇళ్లలోకి వరద నీరు రాకుండా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు కృషితో రిటర్నింగ్ వాల్ కొరకు దాదాపు 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు కృషి చేస్తున్నారని తెలియజేశారు. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ఈ 99 రోజుల ప్రణాళిక విజయవంతం చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిగొండ మహేష్, మామిడాల నవీన్, కొక్కిరేణి లింగయ్య పాల్గొన్నారు...

# పదవీశ్వీకారమహోత్సవానికి ఎమ్మెల్యేరాగమయికి ప్రత్యేకఆహ్వానం



కల్లూరు సూర్య టౌన్ న్యూస్

మార్చి10 : ఎస్సీ స్టేట్ కన్వీనర్ కొండూరు కిరణ్ కుమార్ ఈనెల 12 న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్ మెంట్ చైర్మెన్ గా కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి కి శాలువాలతో సన్మానం చేస్తే ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 59 ఉపకులాల కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు ,అభిమానులు ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు ఎమ్మెల్యే రాగమయికి ఆహ్వానం తెలిపిన వారిలోఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,రాష్ట్ర కన్వీనర్ కొండూరు కిరణ్ కుమార్,నాయకులు కాంతారావు, కృష్ణ,వెంకటేశ్వర్లు ఉన్నారు.



సూర్య
బుధవారం 11 మార్చ్ 2026

## నారీ శక్తి ఉగాది అవార్డ్స్ 2026

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



స్వరమదురిమ కల్చరర్స్ వారి ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు 2026, నారీ శక్తి ఉగాది అవార్డ్స్ 2026 కార్యక్రమంలో, స్థానిక త్రివేణి పాఠశాల విద్యార్థిని కిలారు మోక్షిత సాయి కి భరతనాట్యంలో నారీ శక్తి అచీవ్మెంట్ అవార్డు అందజేయడం జరిగింది. ఈ అవార్డు రావడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు కృష్ణవేణి-అప్పారావు మరియు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో అత్యుత్తమ శిఖరాలు అందుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చీఫ్ కోఆర్డినేటర్ నగేష్ , అలాగే స్వర మధురిమ కల్చరల్స్ సెక్రటరీ లక్ష్మీ ప్రసన్న పాల్గొని వివిధ రంగాల్లో మహిళలకు నారీ శక్తి అవార్డ్స్ అందజేయడం జరిగింది

## ఉగాది నూతన సంవత్సర పంచాంగ పుస్తాకాల బహుకరణ

**-సింగరేణి,కామేపల్లి,గార్ల రఘునాధపాలెం,మండలాల బ్రాహ్మణ పురోహితులకు,పంచాంగ పుస్తకాలను బహుకరించిన ఇందుర్తి సురేందర్ రెడ్డి..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి మార్చి10 ఊసింగరేణి గ్రామ కేంద్రంలోని పురాతన శివాలయంలో మంగళవారం తెలుగు సంవత్సరాది పంచాంగ పుస్తకాలను పురోహితులకు బహుకరించిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాస్ శర్మకు సురేందర్ రెడ్డి ఈ పంచాంగాలను అందించారు.ఈ సందర్భంగా కొత్తలంక కైలాష్ శర్మ మాట్లాడుతూ..గత తొమ్మిది సంవత్సరాలుగా పురోహితులకు సురేందర్ రెడ్డి పంచాంగాలను బహుకరించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పురోహిత సంఘం ఉపాధ్యక్షులు వెలవలపల్లి వెంకటసురేష్ శర్మ,కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ శర్మ ,తుంగతుర్తి రామకృష్ణ శర్మ, రామరాజు ఉదయ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్తలు అవసరం : ప్రసన్న కుమార్

**ఖమ్మంటౌన్ సూర్య న్యూస్**



డిజిటల్ లావాదేవీలు చేసేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖమ్మం రీజినల్ మేనేజర్ ప్రసన్న కుమార్ సూచించారు. మంగళవారం చర్చ్ రోడ్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న డిజిటల్ పేమెంట్స్ అవేర్నెస్ వీక్--2026 సందర్భంగా బ్యాంక్ ఖాతాదారులు, డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఖమ్మం ఎల్ డిఎం రవి మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులకు ఓటిపి లు లేదా బ్యాంక్ వివరాలు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ప్రసన్న కుమార్, ఎల్ డి ఎం రవి, బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ రెడ్డి, ఆపరేషన్స్ మేనేజర్ ప్రకాష్, ఎఫ్ ఐ మేనేజర్ భారతి, ఇతర బ్యాంకు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 12న జాబ్ మేళా నిర్వహణ ....

**-జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం అర్క రెనాల్ట్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 12న (గురువారం) ఉదయం 10 గంటలకు జిల్లా కోర్టు ప్రక్కన గల అర్క రెనాల్ట్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్క రెనాల్ట్, ఖమ్మంలో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్, సేల్స్ టీం లీడర్స్, యూజ్డ్ కార్ ఎవల్యూటర్స్ ఉద్యోగాలకు ఏదేని డిగ్రీ, మెకానికల్ డిప్లొమా, బి.టెక్ మెకానికల్ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని, ఇన్సెంటివ్స్ ఉంటాయని తెలిపారు.మొత్తం 35 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, సత్తుపల్లి, మధిర ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి అర్హత గల 22 నుండి 33 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## “ఆద్యా”లో అరుదైన వైద్య చికిత్స

**-శస్త్ర చికిత్సతో నాలుగున్నర కేజీల కణితి తొలగింపు**
**-మూడేళ్ల సమస్యకు విముక్తి కల్పించిన వైద్యులు**
**- కృతజ్ఞతలు తెలియజేసిన బాధితురాలు**

**ఖమ్మం, సూర్య వైద్య విభాగం న్యూస్ :-**



ఆరోగ్య సమస్యతో గత మూడేళ్లుగా నరకయాతన అనుభవిస్తున్న మహిళకు అరుదైన వైద్యం చేసి ఆరోగ్య సమస్యకు విముక్తి కల్పించిన ఘటన మంగళవారం ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది.వివరాల్లోకెళ్తే ఖమ్మం నగరానికి చెందిన ఓ మహిళ గత మూడు సంవత్సరాలుగా అండాశయంలో ఏర్పడిన కణితితో ఇబ్బంది పడుతుండగా జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలోని మయూరి సెంటర్లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న ఆద్య మల్టీ స్పెషాలిటీ వైద్యులను సంప్రదించగా, సమస్య తీవ్రతను గుర్తించిన డాక్టర్ నారగని రాంప్రసాద్ ఎమ్.డి జనరల్ పర్యవేక్షణలో డాక్టర్ సతీష్ కుమార్ ఎమ్.ఎస్ లాప్రోస్కోపిక్ సర్జన్ సహకారంతో వైద్య చికిత్స నిర్వహించి సుమారు నాలుగున్నర కేజీలు బరువున్న కణితి ని తొలగించడంతో బాధితురాలు,బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. గత మూడేళ్లుగా కణితితో నరకయాతన అనుభవిస్తున్న తనకు ఎటువంటి అపాయం లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించి సమస్యను విముక్తి కలిగించినందుకు వైద్య సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యస్.బి.ఐ.టి.లో ప్రారంభమైన 5 రోజుల ఏ.ఐ. వర్క్‌షాప్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

విద్యా, ఉపాధి రంగాలలో ఏ.ఐ. ద్వారా శిక్షణను పొందే విధానాలపై తమ కళాశాలలో 5 రోజుల వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సాఫ్ట్‌వేర్ రంగ ఉద్యోగానికి సిద్ధమవుతున్న విద్యార్థులు స్మార్ట్‌వేలో అభ్యసించాలని కోరారు. టెక్నికల్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ పెంపొందించడానికి కృతిమ మేధ ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కె.ఎల్. యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ సయ్యద్ కరీమున్నీసా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. శిక్షణకు సంబంధించి ఎప్పుడైనా, ఎక్కడైనా నేర్చుకునే సౌలభ్యం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా కలుగుతుందని డా॥ కరీమున్నీసా తెలిపారు. కృతిమ మేధను ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో అనుసంధానిచడం ద్వారా క్రిటికల్ థింకింగ్, అతిక్లిష్టమైన ప్రశ్నలకు పరిష్కారం, డీబగ్గింగ్ మరియు ఆప్టిమైజ్డ్ సొల్యూషన్స్‌ను అందిస్తుందని తెలిపారు. ఏ.ఐ. తో శిక్షణను అందించడంలో ఛాట్ జిపిటి, గిట్‌హబ్, కో పైలట్ వంటి టూల్స్‌ను ఉపయోగించవచ్చని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. కోడింగ్‌కు ప్రత్యేకించి లీట్‌కోడ్, హ్యాకర్‌ర్యాంక్, కోడ్‌చెఫ్ వంటి సాధనాలను వినియోగించుకోవాలని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఏ.ఐ. అనుసంధానమైన కోడింగ్ పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు గుర్తింపు, సర్టిఫికేట్స్, బ్యాడ్జస్ వంటివి సాధించగలరని, వారి ప్రతిభ ఆన్‌లైన్‌లో వివిధ కంపెనీలవారికి అందుబాటులో ఉంటుందని తద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి డా॥ సయ్యద్ కరీమున్నీసాను సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, సి.యస్.ఈ. విభాగపు అధిపతి డా॥ సుప్రియామీనన్, సి.యస్.ఈ. (ఏ.ఐ.యమ్.ఎల్) విభాగపు అధిపతి డా॥ కె. స్ఫూర్తి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా॥ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ కోసం స్థలం పరిశీలన

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 10 :**



పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ తహసిల్దార్ పులి సాంబశివుడు తో కలిసి ఎన్ఎస్పి కాలువ రోడ్డు షుగర్ ఫ్యాక్టరీ వెనుక భాగంలో గల నూతన డంపింగ్ యార్డ్ కోసం స్థలాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం పరిశీలించారు అందులో భాగంగా అధికారులతో డంపింగ్ యార్డు స్థలం కోసం ఆమె మాట్లాడారు అందులో ఈ కార్యక్రమంలో పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పుర వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ పుర మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు యాసా నాగమణి శ్రీకాంత్ కొత్తపల్లి నరేంద్ర వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# లక్ష్మి రచనకు సివిల్స్‌లో ఉత్తమ ర్యాంక్

## –శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు పట్టణ ప్రజలు





**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** దైనందిన జీవితంలో కృషి,పట్టుదల, సాహసం ఉంటే సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని రుజువు చేసింది బానోత్ లక్ష్మి రచన. ఈనెల 6 వ తేదీన విడుదలైన సివిల్స్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి దేశం మొత్తంలోనే 178 వ ర్యాంకును సాధించి ఇల్లందు కీర్తి పతాకాన్ని ఎగురవేసింది. వివరాల్లోకి వెళితే ఇల్లందు పట్టణం కాకతీయ నగర్ కు చెందిన బానోత్ వెంకటరమణ తులసమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, పెద్ద కూతురు లక్ష్మీ రచన, రెండవ కూతురు మేఘన. ఇల్లందు పట్టణంలో పుట్టి పెరిగిన వెంకటరమణ ప్రస్తుతం హైదరాబాదు లోని విప్రో సంస్థలో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా, తల్లి ఈఎస్ఐ వైద్యశాలలో గైనకాలజిస్ట్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా చెల్లి మేఘన బెంగళూరులోని ఒక సాఫ్ట్వేర్ సంస్థలో పనిచేస్తున్నారు. సివిల్స్ లో ర్యాంకు సాధించిన లక్ష్మీ రచన హైదరాబాదులో జన్మించిన ప్పటికీ నర్సరీ, ఎల్కేజీ వరకు స్థానిక మార్గదర్శిని పాఠశాలలో చదివారు. అనంతరం ఫస్ట్ క్లాస్ నుండి టెన్త్ వరకు కూకట్ పల్లి శ్రీ చైతన్య పాఠశాల లో చదివి స్కూల్ టాపర్ గా నిలిచారు. అనంతరం ఇంటర్మీడియట్ కూడా శ్రీ చైతన్య కళాశాలలో అభ్యసించి అత్యున్నత మార్కులను సాధించారు. ఈ మేరకు ప్రభుత్వం లక్ష్మీ రచనకు ఎన్ టి ఎస్ సి స్కాలర్షిప్ కూడా మంజూంౕయింది. అనంతరం ఎలక్ట్రికల్ ఇంజనీర్ సీటును ఐఐటి ఇండోర్ (ఎంపీ)లో సాధించింది. సివిల్స్ లో మూడు పర్యాయాలు ప్రయత్నించి నప్పటికీ ర్యాంక్ సాధిం చకపోవడంతో ఏమాత్రం వెనుకకు వెళ్లకుండా గెలుపు వెనకనే పరిగెత్తుతూ నాలుగో సారి విజయం సాధించింది. గతంలో ఇంటర్వ్యూ వరకు వెళ్లిన లక్ష్మీ రచనను కేంద్ర ప్రభుత్వం రెండు నెలల క్రి తం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ గా నియమించగా ప్రస్తుతం ఆమె లూతియానాలో శిక్షణ పొందుతున్నారు.

### –ఆ కుటుంబంలో అన్ని ర్యాంకుల పంటలే

సివిల్స్ లో 178 ర్యాంకులు సాధించిన లక్ష్మి రచన కుటుంబం నేపథ్యం చూసినట్లయితే అందరివి ర్యాంకుల పంటలే. వెంకటరమణ తండ్రి భద్రం ఒక సామాన్య దర్జీ, తల్లి లక్ష్మి గృహిణి. పేద కుటుంబం నుంచి వచ్చిన ఈ దంపతులది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రం. సుమారు 50 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం ఇల్లందు కు వచ్చారు. జగదంబ సెంటర్లోని ఒక అద్దె ఇంట్లో ఉంటూ టైలర్ గా జీవనం గడుపుతున్న వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు కలిగారు. భద్రం ఎంతో క్రమశిక్షణతో పెంచిన పెద్ద కుమారుడైన వెంకటరమణ ఉన్నత చదువుల్లో రాణించి విదేశాల్లో ఉద్యోగం సాధించారు. రెండవ కుమారుడైన సతీష్ ఎంటెక్ పూర్తి చేసి ప్రస్తుతం కొండగట్టు జే ఎన్ టి యు లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, ఆయన భార్య వరంగల్ ఎన్ఐటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కూతురు వేణు కుమారి (పూర్ణ )వైద్య విద్య పూర్తి చేసే హైదరాబాదు నగరంలో ప్రముఖ డెర్మటాలజిస్ట్ గా చందానగర్లో ప్రైవేటు వైద్యశాలను నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల క్రమశిక్షణలో పెరిగిన ముగ్గురు సంతానం ఉన్నత పదవులను సాధించడంతో ఇల్లందు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు

## –ఫుడ్ పాయిజన్ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రేగా కాంతారావు



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–**

మణుగూరు బీసీ గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ముందు నలుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురికాగా, సాయంత్రానికి మరింతగా పరిస్థితి విషమించి సుమారు 17 మంది విద్యార్థులను ఫుడ్ పాయిజన్ కారణంగా మణుగూరు వంద పడకల ఆసుపత్రికి తరలించడం జరిగినట్లు తెలిపారు.ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే ఆసుపత్రికి వెళ్లి బాధిత విద్యార్థులను పరామర్శించిన రేగా కాంతారావు అక్కడి పరిస్థితులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అధికారులు,సంబంధిత సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆసుపత్రిలో డాక్టర్లు, గురుకుల టీచర్లు చూపుతున్న వ్యవహార శైలి సరైన విధంగా లేదన్నారు.మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వకపోవడం, పరిస్థితిని వివరించే విధానం కూడా బాధ్యతారహిత్యశీగా ఉండటం చాలా విచారకరమని రేగా కాంతారావు మండిపడ్డారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలకు అభినందనలు

## –ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు





**చింతకాని, మార్చి10సూర్య (మేజర్ న్యూస్)–**

విద్యారంగంలో విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయ మని నేరడ ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు పేర్కొన్నారు.మంగళవారం నాడు మండల పరిధిలోని నేరడ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ విద్యారంగంలో చేస్తున్న సేవలు ఆదర్శంగా ఉన్నాయని, జిల్లాలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు నిరంతరం చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ సందర్భముగా పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామనరసింహారావు, భాగ్య, రామరాజు, లక్ష్మయ్య, లక్ష్మినరసింహారావు, చంద్రశేఖర్ నాగమణి, కిరణ్ కుమార్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

## –ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్...**

విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధించగలుగుతారని, అందుకై విద్యార్థులు క్రమశిక్షణ తో తగిన కృషిచేయాలని ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర విద్యార్థులను కోరారు.మంగళవారం నాడు మండలపరిధిలోని చిరుమర్రి ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది.సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు హెచ్. శైలేంద్ర మాట్లాడుతూ క్రమశిక్షణ, కృషి, సమయపాలన ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, అందుకై విద్యార్థులు కృషిచేయాలనికోరారు.పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రిని సమకూర్చారని, సామాగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డిశోభారాణి, మాధవి, నాజర్, దేవయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి





**ముదిగొండ,సూర్య మేజర్ న్యూస్...**

విద్యార్థులు క్రమశిక్షణ తో ఉన్నత స్థాయికి ఎదగాలని ,పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తేవాలని సర్పంచ్ మల్లెల రామారావు, ప్రధానోపాధ్యాయులు యం. పద్మావతి విద్యార్థులను కోరారు.మంగళవారం నాడు గంధసిరి ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు యం పద్మావతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రిని సర్పంచ్ మల్లెల రామారావు అందజేశారు.పరీక్షా సామాగ్రిని అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు బాగున్నాయని ప్రధానోపాధ్యాయులు యం. పద్మావతి కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మట్టా సీతారామిరెడ్డి, ఉపాధ్యాయులు ఇందిరాసుందరి, భాస్కరరావు, శ్రీను, నర్సయ్య, ఆదాం, మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,విద్యతోనే సమాజ ప్రగతి

## –తహశీల్దార్ శేషగిరిరావు





**ఏన్కూర్, మార్చి 10సూర్య మేజర్ న్యూస్...**

క్రమశిక్షణ, విద్య తోనే సమాజ ప్రగతి సాధ్యం అని, అందుకై విద్యార్థు లు కృషిచేయాలని ఏన్కూర్ తహశీల్దార్ శేషగిరిరావు విద్యార్థులను కోరారు.మంగళవారం నాడు మండలపరిధిలోని బురదరాఘవాపురం ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ప్రధానోపాధ్యాయులు పి. నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహశీల్దార్ శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు పదవతరగతిలో ప్రతిభ చూపి, మంచి ఫలితాలు సాధించటం ద్వారా పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకొని రావాలని ప్రధానోపాధ్యాయులు పినాగిరెడ్డి విద్యార్థులను కోరారు.పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పదవతరగతి విద్యార్థులకు సమకూర్చిన పరీక్షాసామాగ్రిని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాగబోయిన రాణి, ఉపసర్పంచ్ వెంకటనారాయణ, ఏఏయంసి చైర్మన్ హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్







పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మంగళవారం పాల్వంచ పట్టణంలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, జూనియర్ కళాశాల బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి బోధన విధానం, అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ముఖ్యంగా ఐదో తరగతి విద్యార్థుల చదివే నైపుణ్యాన్ని పరీక్షించి వారి ప్రతిభను అభినందించారు. అనంతరం పాఠశాల మెస్, స్టోర్‌రూమ్, డైనింగ్ హాల్‌లను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను తనిఖీ చేశారు. మెస్ మానిటర్లుగా ఉన్న విద్యార్థులతో పాటు వంట సిబ్బందితో మాట్లాడి మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట సమయంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నందుకు వంట సిబ్బందిని అభినందించారు. పాఠశాల ప్రాంగణాన్ని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్ గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాల అమరికను ప్రశంసించారు. విద్యార్థుల చదువుకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయానికి పుస్తకాలను అందించేందుకు సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్ల తలుపుల మరమ్మత్తులు, డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్య పరిష్కారం, డైనింగ్ హాల్‌లో విద్యార్థులకు అవసరమైన బెంచీల ఏర్పాటుపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న పరిశుభ్రతను కలెక్టర్ అభినందించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మైతిలి, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**–జిల్లా కలెక్టర్ అంకిత్**





కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– ఈనెల 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతికి ఎంతో కీలకమైన పరీక్షలు కావడంతో నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాలపై నియంత్రణ వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాల విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డి పి ఓ సుధీర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**–మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్ మూర్తి**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతున్నదని దీన్ని పేద విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని పాల్వంచ మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్ మూర్తి కోరారు మండలంలోని ఎంపీపీ ఎస్ నాగారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం సర్పంచ్ స్వప్నతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అంతా తమ గ్రామం నుంచి ప్రైవేటు పాఠశాలకు పోతున్న విద్యార్థులందరినీ ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని అలాగే విద్యార్థులకు యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాగారం గ్రామ సర్పంచ్ స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్, గ్రామ పెద్దలు కాటారపు వెంకటేశ్వర్లు, సిఆర్పి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అన్యువల్ డే కార్యక్రమం

**–పాల్గొన్న జి.యం కృష్ణయ్య**

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 2025–26 సంవత్సరానికి సంబంధించిన అన్యువల్ డే కార్యక్రమం స్థానిక సి.ఆర్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణయ్య మాట్లాడుతూ క్రీడలు శరీరానికి మనసుకు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంచుతాయని అలాగే ఉద్యోగాలు చేసేవారు క్రీడల్లో రాణించి ఉద్యోగాల్లో కూడా మంచిగా రానిస్తారన్నారు. క్రీడలు మనిషిని ఎంతో దృఢంగా సంకల్పంతో అందరి కలుపుబోయే తత్వం ఈ క్రీడాకారులకు ఉంటుందని తెలియజేశారు. ఏలాంటి సమస్య వచ్చినా నిర్ణయం తీసుకునే శక్తి ఒక క్రీడాకారుడికే ఉంటుందన్నారు. తరువాత వివిధ క్రీడా పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు జి.యం చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జి.యం అభినందించి, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అంతేకాకుండా 2025–26 సంవత్సరానికి ఇల్లందు ఏరియా మెన్స్ ఛాంపియన్‌గా బి. శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఏరియా ఉమెన్స్ ఛాంపియన్‌గా బి. కవిత ఎంపిక కాగా, వారికి షీల్డ్‌లు అందజేసి జి.యం గారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.యం బి.వి. ప్రసాద్ రావు, యాక్టింగ్ డి.జి.యం (పర్సనల్) శ్యాంప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్, గుర్తింపు సంఘం నుండి రాజారాం, ప్రాతినిధ్య సంఘం నుండి మహబూబ్, అధికారుల సంఘం నుండి శివప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కలవల వెంకటేశ్వర్లు, జనరల్ క్యాప్టెన్ దాట్ల శ్రీకాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# విద్యుత్ కోతలను ఎత్తివేయాలి

**-సాగునీటి బోర్లకు 24 గంటలు త్రీఫేస్ కరెంటు అందించాలి**





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-విద్యుత్ కోతలను ఎత్తివేయాలని, సాగునీటి బోర్లకు 24 గంటలు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు,గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ఏవీఎస్పీ జిల్లా అద్యక్షులు వాగబోయిన చంద్రయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్,మాస్ లైన్ మండల నాయకులు పూనెం మంగయ్య, తుడుందెబ్బ నాయకులు గోవింద నర్సింహారావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం న్యూడెమోక్రసీ, సిపిఎం, ఏవీఎస్పీ, బిఆర్ఎస్, మాస్ లైన్, తుడుందెబ్బ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు రైతులతో భారీ ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాగబోయిన చంద్రయ్య అద్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ విద్యుత్ కోతల వల్ల మండలంలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్న పంట చేతికొచ్చే సమయంలో రైతాంగం విద్యుత్ కోతలతో ఓల్టేజి సమస్యతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లో ఓల్టేజి వల్ల వ్యవసాయ బోరు మోటార్లు కాలిపోతున్నాయన్నారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు పంట కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తామని చెప్పినా గుండాల మండలంలో విద్యుత్ సరఫరా సక్రమంగా అందడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా సక్రమంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా రైతుల కష్టాలు తీర్చలేకపోతున్నారని విమర్శించారు. సబ్ స్టేషన్లకు రైతుల డబ్బులతో భూమి కొనవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం తహశీల్దార్ ఖాసిం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెండు రోజుల్లో మొక్కజొన్న రైతులకు విద్యుత్ సరఫరా సక్రమంగా అయ్యేలా పై అధికారులతో మాట్లాడి చర్యలు చేపడుతానన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్య తీసుకు వెళ్తానని చెప్పారు. మండల వ్యాప్తంగా లో ఓల్టేజి సమస్య పరిష్కారం చేయడం కోసం నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తోలెం గోపి,ఊకే వెంకటేశ్వర్లు,జోగ రాజేష్, దుగ్గి రామ్మూర్తి, దుగ్గి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీలు ఈసం మంగయ్య,పెండకట్ల పెంటయ్య, ఐఎఫ్టీయూ నాయకులు యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య,లాలు, తాటి రమేష్, ముత్తాపురం సర్పంచ్ కల్తీ రాధ,మామకన్ను సర్పంచ్ కల్తీ రజిత, పడగోనిగూడెం సర్పంచ్ ఈసం సంజీవరావు, ఏవీఎస్పీ నాయకులు పూనెం రమణారావు, గొగ్గెల సుధాకర్,మాస్ లైన్ నాయకులు ఊకే బాబు,పూనెం లక్ష్మయ్య, బిఆర్ఎస్ నాయకులు గడ్డం వీరన్న, తాటి పాపారావు, వాగబోయిన నర్సింహారావు,కల్తీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలను తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించి విద్యార్థులతో భోజన సదుపాయం, ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరోజిని, ఆర్ ఐ రామయ్య, సీనియర్ అసిస్టెంట్ జబ్బ ఎర్రయ్య, జిపిఓలు చిరంజీవి, రాధకుమారి,రమణ అటెండర్ అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలం లోని బోడు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, ఫ్యాడ్స్, స్కేల్‌లు, పెన్సిల్స్ మంగళవారం టేకులపల్లి గ్రావిటీ స్కూల్ చైర్మన్ బోడాపూణ్యా. నాయక్ , వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు, మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రావిటీ స్కూల్ డైరెక్టర్. గంగాబాయి, గ్రావిటీ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, నాయకులు నవీన్, రాందాస్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన



ఇల్లెందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నేడు మండలంలో పర్యటించనున్నారు.ఉదయం 8.00గంటలకు బుజ్జాయిగూడెం, 9.00గంటలకు ధర్మాపురం(మెండితోగు), 9.30గంటలకు విజయలక్ష్మీ నగర్, 10.00గంటలకు మిట్టపల్లి, 10.30గంటలకు ఇందిరానగర్, 11.00గంటలకు బాలాజీ నగర్, తెలిపన గ్రామాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొంటారని ఎమ్మెల్యే పిఎ రాజేష్ తెలిపారు.కావున స్థానిక ప్రజా ప్రతినధులు,కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ముత్యాలమ్మ అమ్మవారి జాతర పోస్టర్ ఆవిష్కరణ

**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సత్కరించిన సభ్యులు**



అశ్వరావుపేటటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)-చిలకల గండి ముత్యాలమ్మ తల్లి జాతర పోస్టర్ ను అశ్వరావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు చేతులమీదుగా మంగళవారం ఆవిష్కరించారు.ఈనెల 17వ తేదీ నుండి 21వ వరకు జరగనున్న జాతరకు ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు అశ్వరావుపేట మున్సిపల్ కౌన్సిలర్లును ఆహ్వానించారు. అదేవిధంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సతీసమేతంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లపు నరసింహారావు, నరాల శ్రీను, కొవ్వాసి హరిబాబు, బేటి రాజశేఖర్, నారం జగదీష్, విన్నకోట శ్రీను,ఇళ్ళ నాగు, గరికపాటి నాగు, ఆలపాటి నరేంద్ర, తమ్మిశెట్టి శ్రీను, నల్లపు లక్ష్మీపతి, ప్రధాన అర్చకులు మేడూరి సాంబశివ వరప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్నా భోజనంపై అధికారులు ఆకస్మిక తనిఖీ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం మధ్యాహ్నా భోజన పథకాన్ని మండల అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల, మండల ప్రజా పరిషత్ అధికారి . బైరు మల్లీశ్వరి, పీఎంహెచ్ బాలుర హాస్టల్‌లో మండల విద్యాశాఖ అధికారి జగన్ వేర్వేరుగా పరిశీలించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ,ఈ తనిఖీల్లో పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు విధానాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వంటగదుల పరిశుభ్రత, భోజన పదార్థాల నాణ్యత, నిల్వ విధానం వంటి అంశాలను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. నాణ్యమైన భోజనం పెడుతున్నారా, నాణ్యతతో వండుతున్నారా ,వంటి విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావాలని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

# మోకాళ్ళ సమస్య వస్తే సరైన డాక్టర్ ని సంప్రదించాలి

–ఆపరేషన్ అవసరం ఐతేనే చేయించుకోవాలి..

–ప్రముఖ మోకాళ్ళ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సునీల్. దాచేపల్లి



కొత్తగూడెంఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– మోకాళ్ళ సమస్య వస్తే వెంటనే సరైన మోకాళ్ళ శస్త్ర చికిత్స నిపుణులను కలవాలని, అవసరమైతే ఆపరేషన్ చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని ప్రముఖ మోకాళ్ళ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సునీల్ దాచేపల్లి తెలిపారు. మంగళవారం కొత్తగూడెంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోకాళ్ళ చిప్పల మార్పిడి, అరుదైన ఆపరేషన్లు, ప్రమాదం జరిగినప్పుడు గోల్డెన్ అవర్‌లో అందించాల్సిన వైద్య విధానం గురించి వివరించారు. ఆపద ఎలాండైనా సమయానికి వైద్యం అందితేనే ప్రాణప్రాయం నుండి ఏ వ్యక్తి నైనా కాపాడ వచ్చు అన్నారు.కొత్తగూడెం లో పుట్టినందుకు ఇక్కడ ప్రజలకు సేవ చెయ్యడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. లండన్ లో చాలా కాలం పనిచేసానని, రోబోటేక్ ద్వారా కూడా కీలు మార్పిడి చేశానన్నారు.. ప్రస్తుతం హైదరాబాద్ యశోద హాస్పిటల్ పని చేస్తున్నప్పటికీ, సొంత ఊరు పై మమకారం తో ఇక్కడ వారం వారం ప్రజలకు అవగాహన చేస్తున్నానని అన్నారు.ఇప్పుడు తినే ఆహారం వల్ల చాలా మంది మోకాలి నొప్పులు సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఎవరికి ఎలాంటి ఎముకలు. కీళ్ల సమస్య ఉంటే మంచి సీనియర్ వైద్యుల వద్దకు వెళ్లాలని ఆలస్యం చేస్తే సమస్య తీవ్రత పెరిగిపోతుందన్నారు.మోకాళ్ళలో గుజ్జు అరిగి పోతుందని, నడక మాన వద్దని అన్నారు. నాటు మందులు వాడకూడదని రెసిడెంట్స్ వున్న చోట వైద్యం చేయించుకోవాలన్నారు. ఇప్పటికి అనేక ఆపరేషన్ లు చేసానని అన్నారు. వైద్య ఖర్చుల గురించి అలోచించ కుండా మంచి వైద్యం చేయించుకోవాలన్నారు.ఉప్పు తగ్గిస్తే బరువు తగ్గుతారని, దానిద్వారా మోకాళ్ళపై భారం పడకుండా ఉంటుందని మోకాళ్ళ సమస్యను తగ్గించుకోవచ్చు అని తెలిపారు. త్వరలో కొత్తగూడెంలో మోకాళ్ళ సమస్యలపై అవగాహన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఇటీవల మోకాళ్ళ సమస్యకు చికిత్స చేయించుకున్న సందీప్, శ్రీనివాస్ తో పాటు యశోద వైద్యశాల సిబ్బంది సి. శ్రీనివాస్, వట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడకలు




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి పూలే అని ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,న్యాయవాది సుంకర భానుప్రియ అన్నారు.మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని కొత్తగూడెం న్యాయవాదుల లైబ్రరీ హాల్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆమె మాట్లాడారు. కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే లక్ష్యలు, ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని, దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు. నేటి యువతి, యువకులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, యెర్రా కామేష్,మల్లెల ఉష రాణి,అడపాల పార్వతీ, నీలవేణి, గోపీకృష్ణ, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్, నాగస్రవంతి, శ్వేత, స్వప్న, సంధ్యారాణి, పద్మకల, బేబీ షామిలి, హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దూరు రెక్కల రామక్క దేవాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజలు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్దూరు రెక్కల రామక్క దేవాలయం ను ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబ సమేతంగా దేవుడి సన్నిధిని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు,రెక్కల రామక్క ట్రస్ట్ బోర్డ్ వ్యవస్థాపకులు చైర్మన్ కొమరం రామ్మూర్తి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు లాలయ్య, కొమరం వెంకటేశ్వర్లు,జగన్, టేకులపల్లి సిఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటి నివాళులర్పించిన విశ్వామిత్ర చౌహాన్



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– పర్యావరణ పరిరక్షణకై వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో మొక్కలు నాటుతున్న వరల్డ్ రికార్డ్ గ్రహీత విశ్వామిత్ర చౌహాన్ సావిత్రిబాయిపూలె వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు శాలువతో సన్మానించి మొక్కలను అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఉషారాణి మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో పచ్చదనం కోసం పర్యావరణాన్ని రక్షించడం కోసం చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ చేస్తున్న సేవలు అమోఘం అని కొనియాడారు.సావిత్రిబాయి పూలే గురించి మాట్లాడుతూ భారతదేశపు ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె మహిళా విద్య, బాల్యవివాహాల నిర్మూలన, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. ప్లేగు రోగులకు సేవ చేస్తూ వ్యాధి బారినపడి అమరవీరులైనారని ఆమె సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశువు సంక్షేమ అధికారి హరీకుమారి, సిపిఐ మహిళా నాయకురాలు కరిష రత్నా కుమారి, దిశ కమిటీ అధ్యక్షురాలు నాగమణి, మాధవి, సరిత, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్‌లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు, కొత్తగూడెం మాతా శిశు ఆస్పటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (గైనకాలజీ) వైద్యురాలు డాక్టర్ మామిడి సుజాత,2 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఎం. మనీషా, హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమమునకు కన్వీనర్‌గా కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలకు చేరాలని, ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని, కష్టపడి చదివి ఉన్నత స్థాయిలను చేరుకోవాలని అన్నారు. ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారన్నారు. ఇప్పటికే మహిళలను చైతన్యం వచ్చిందని, మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అలాగే ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడే సుఖసంతోషాలు వర్ధిల్లుతాయని అన్నారు. ఈ సంవత్సరమునకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని "హక్కులు, న్యాయం, చర్య అన్ని మహిళలు, బాలికల కోసం", అనే థీమ్‌తో జరుపుకుంటున్నారు. ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, ప్రస్తుత ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ వారి పురోగతికి వేగవంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా వ్యూహాలు, వనరులు, కార్యకలాపాలను గుర్తించి, వాటి అమలుకు మద్దతు ఇవ్వడం. మహిళలు సమాజంలో అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందాలి, వారి హక్కులను కాపాడాలన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మహిళల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలి. నేటి ఆధునిక యుగంలో సాంకేతికత అన్ని రంగాలలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ మహిళలుగా డాక్టర్ మామిడి సుజాత, అసిస్టెంట్ ప్రొఫెసర్ (గైనకాలజీ) మాతా శిశు హాస్పిటల్ కొత్తగూడెం, ఎం. మనీషా లను సన్మానించడం జరిగింది. అనంతరం సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా వారిచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విచ్చేసిన వీక్షకులను అలరించడం జరిగింది. ఆ తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ప్రోత్సాహ బహుమతులను అందించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలోని వివిధ హోదాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, జి.పద్మాజా కోటిరెడ్డి, ఎస్. సునీత మురళీ సెక్రటరీ లేడీస్ క్లబ్, వి.అనిత లక్ష్మి మధుకర్, సిహెచ్. జయశ్రీ రామకృష్ణ, కే. పద్మావతి సూర్యనారాయణ రాజు, ఫాతిమా రజాక్, ఇతర మహిళా ఉద్యోగులు అధికారులు సేవ సభ్యులు పాల్గొన్నారు.

# తాండ్ర పెద్దకర్మకు హాజరైన టిఆర్ఎస్ నాయకులు



ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)–సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర లక్ష్మీనారాయణ ఇటీవల మృతిచెందగా ఆయన పెద్దకర్మకు టిఆర్ఎస్ నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సువర్ణపాక సత్యనారాయణ, వద్దేపల్లి రాజేశ్వరి, సారంగపాణి,భూతగడ్ల వెంకన్న, రంజిత్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళ అధ్యక్షులు నెమలి ధనలక్ష్మి, ఎంహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఆ దూరి రవి, ఎంహెచ్పిఎస్ ఇల్లందు నియోజకవర్గఇన్చార్జ్ సముద్రాల తిరుమలరావు హాజరైయ్యారు.

# సింగరేణిలో ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలి

**– అన్ని కార్మిక సంఘాలతో అభిమానులు చర్చలు జరపాలి**

**– టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజిరెడ్డి, కాపుకృష్ణ**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి యాజమాన్యం గత కొన్ని నెలలుగా నిలిపివేసిన మెడికల్ బోర్డును నిర్వహించి అర్హులైన కార్మిక వర్గానికి న్యాయం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సింగరేణి సంస్థకు నూతనంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతికి వినతి పత్రాన్ని అందించారు. వారసత్వ ఉద్యోగాల కోసం కార్మికులు ఎంతగానో ఎదురు చూస్తున్నారని, ఆ ప్రక్రియను యాజమాన్యం నిలిపివేయడం వల్ల అర్హులైన అనేకమంది కార్మికులు ఆందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సింగరేణి కంపెనీలో 2023 డిసెంబర్ 27న రహస్య బ్యాలెట్ ద్వారా ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించబడ్డాయని తెలిపారు. ఆ ఎన్నికల ఫలితాల ఆధారంగా,ఇప్పటివరకు 'గుర్తింపు పొందిన, ప్రాతినిధ్య' సంఘం హోదాను కంపెనీ సమావేశాలలో అధికారిక కార్యక్రమాలలో అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం, ఎన్నికల తేదీ నుండి నిర్ణయించిన 2 సంవత్సరాల పదవీ కాలం గత ఏడాది 2025 డిసెంబర్ 26.తో ముగిసిందని,కావున ప్రస్తుత ఎన్నికల గడువు ముగిసినందున, కంపెనీలో తదుపరి ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అయితే కొత్తగా ఫలితాలు వెలువడే వరకు, అన్ని రిజిస్టర్డ్ యూనియన్లకు సమాన హోదా కల్పించాలాని కోరారు. తద్వారా కంపెనీ నిర్వహించే అన్ని అధికారిక సమావేశాలు సంక్షేమ కార్యక్రమాలలో అన్ని సంఘాలకు సమాన ప్రాతినిధ్యం లభించేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా ఆ వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయములా మహిళా దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి ప్రధాన కార్యాలయలోని హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారము ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్, కన్వీనర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏజేఎం మురలీధర రావు లు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అమూల్యమైన సందేశాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ధైర్య సాహసాలతో విపత్తులను ఎదుర్కోవాలని, మహిళా సాధికారతకు కృషి చేయాలని పేర్కొన్నారు. అంతేగాక ప్రస్తుతం మహిళలు అంతరిక్ష రంగం నుండి భూగర్భ గనుల వరకు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ మహిళలకు అన్ని విభాగాలలో అవకాశం కల్పిస్తున్నది అని, సంస్థ కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వృత్తులలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సింగరేణి నిర్వహించే అంతర్గత ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో అర్హత సాదించి ఉన్నత స్థానాలను అదిరోహించాలని, ముందు తరం వారికి ఆదర్శం గా నిలవాలని కోరారు. అనంతరం జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడుని ఘనముగా సన్మానించారు. అదే విధముగా అంతర్జాతీయ మహిళా దినోత్సవశీ సందర్భంగా ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో కార్పొరేట్



ఏరియా మహిళా ఉద్యోగినులకు, కాంట్రాక్టు ఉద్యోగినులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానశీ చేశారు. అనంతరం మహిళా ఉద్యోగులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, ఉమెన్స్ డే ఆర్గనైజర్స్ పి.కిరణ్మయి, బి. సుమలత, కే.రమ, డి.శారద, కే.రమ, జిబి. అరుణకుమారి, బి.ప్రియాంక, ఏ.అరుణకుమారి, ఎం.సౌమ్య, టి.శాంత, కార్పొరేట్ ఏరియా మహిళా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా బేబీ భవిత పుట్టినరోజు వేడుకలు..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )తోట ఫణి కుమార్ లక్ష్మి సాయి ప్రియా దంపతుల కుమార్తె బేబీ భవిత 9 వ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బేబీ భవిత తాతయ్య అమ్మమ్మ బత్తుల నాగబాబు సుజాత లు భారీ కేక్ కట్ చేసి భవిత కు అక్షింతలు వేసి ఆశీర్వాదించారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో భవిత బంధువులు నల్లపు వెంకటరమణ పుష్ప దంపతులు,నల్లపు మహిపాల్ కుమారి దంపతులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు




# అడవి తల్లిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గొత్తి కోయ గిరిజనులు

**–మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి**

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆధునిక యుగంలో నాగరికత వైపు అడుగులు వేసి అంతరిక్షంలో విహరిస్తుంటే కొందరు మాత్రం బాహ్య ప్రపంచానికి దూరంగా ఇంకా అడవి తల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తూ కష్టాలతో సావాసం చేస్తూ మనుగడ సాగిస్తున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న అడవి రామవరం గొత్తి కోయ గిరిజనులు గత 15–20 సంవత్సరాల క్రితమే అరణ్యానికి చేరువయ్యారని, అడవి తల్లిని నమ్ముకుని పోడు సాగు చేస్తుండంగా పట్టా హక్కు



పత్రాలు లేవని మరోపక్క ఫారెస్ట్ అధికారులు ట్రెంచు కొడుతుండగా మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఆవేదన వ్యక్తం చేసారు. పోడు రైతులకు ఎటువంటి హాని కలగకుండా వారం రోజులు గడువు ఇవ్వవలసిందిగా వారి వద్ద ఉన్న కొన్ని ఆధారాలు సమర్పిస్తామని గొత్తికోయ పోడు రైతులపై దయవుంచి ఫారెస్ట్ అధికారులు ట్రెంచు కొట్టడం ఆపు చేయాలని కాచనపల్లి రేంజర్ చలపతిరావు కు ఆమె వినతి పత్రం అందజేశారు.



# ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్

**కల్లూరు మార్చి 10 (సూర్య న్యూస్)**

మండల పరిధి లింగాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిష్టాత్మక ప్రారంభించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు లింగాల సర్పంచ్ వేముకిష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా లింగాల గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రధాని రహదారికి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను డోజర్ తో తొలగించామని అన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరుస్తామని, ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉపాధి హామీ పనులు పరిశీలించిన సర్పంచ్, ఉప సర్పంచ్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో భాగంగా లింగాల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్, ఉపసర్పంచ్ పరిశీలించారు .పని ప్రదేశంలో కూలీలకు మంచినీటి వసుతి, కూలీలు ఎండలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు టెంటు వేసి నీడను కల్పించారు. పని జరుగుతున్న విధానాన్ని దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు తగు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేము కృష్ణయ్య, ఉపసర్పంచ్ దేవరపల్లి






వెంకట్రావు, వార్డు సభ్యులు మేకల జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాదు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి, విజయం మీదే

**-- ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ**

**ఖమ్మం సూర్య(మేజర్ న్యూస్):**




ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పి క్యాంపులో గల ఎస్సీ బాలుర వసతి గృహ సముదాయంలో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక మోటివేషనల్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు రచయిత అట్లూరి వెంకటరమణ విద్యార్థులకు పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించేందుకు ప్రేరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని, సమయపాలనతో క్రమబద్ధంగా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఆత్మవిశ్వాసం, కృషి, సానుకూల ఆలోచనలతో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించగలరని సూచించారు. పరీక్షలను ఒత్తిడిగా కాకుండా ఒక అవకాశంగా తీసుకుని కృషి చేయాలని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి ఉచితంగా సరఫరా చేయబడిన పరీక్షల సామాగ్రి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు టీ.స్టాలిన్, యన్.రమేష్, మరియు పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలి

**-ప్రభుత్వ ఆస్త్రులలో కాన్పుల సంఖ్య పెంచాలి,- జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. అరుణ**

**బోనకల్ , సూర్య (మేజర్ న్యూస్):**



అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. అరుణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆశ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. అరుణ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ ప్రక్రియను ఆన్ లైన్ చేయుటలో వైద్య సిబ్బంది సందేహాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వను ఎప్పటికపుడు చూసుకుంటూ, అవసరమైనపుడు ఇండెంట్ పెట్టుకొని రోగులకు మందులు పంపిణీ అయ్యేలా చూసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఈనెల 13వ తేదీన స్పెషల్ లిస్టు క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతిని, మహిళ వైద్య సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం - డి పి ఓ దుర్గ, హెచ్ ఈ ఓ సత్యనారాయణ, మండల వైద్యాధికారి డా. వేముల స్రవంతి, హెల్త్ సూపర్వైజర్లు టీ స్వర్ణమార్తమ్మ, శోభ, నర్సింగ్ ఆఫీసర్లు ఉదయశ్రీ అనూష, రమాదేవి, ఫార్మసి ఆఫీసర్ మిరియాల రాధాలత, ఎన్సిడి డిడిఎం నరేంద్ర చారి ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దంపతుల సహాయ సహకారంతో 16వ వార్డులో ఉన్న ప్రతి సమస్యపై దృష్టి సారిస్తా

**-16వ వార్డు పౌర కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 10**



: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులు భట్టి తుమ్మల పొంగులేటి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల సహాయ సహకారంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా16వ వార్డు లో ప్రతి సమస్య నా సమస్య అంటూ అట్టి సమస్యల పై తప్పకుండా స్పందించి ప్రతి ఒక్కరు సమస్యలు తీరుస్తానని 16వ వార్డు పుర కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు తెలిపారు అందులో భాగంగా మంగళవారం 16వ వార్డులో డ్రైనేజీలు పూడికతీత బ్లీచింగ్ పిచ్చి రొట్ట తదితర పనుల పై ప్రత్యేక దృష్టి సారించి పురపాలక సిబ్బందితో వాటిని పరిశుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పుర వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి పురపాలక కమిషనర్ 16వ వార్డు పుర కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు వార్డు అధికారి సరోజిని పురపాలక బిల్ కలెక్టర్లు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కంకర తేలిన రోడ్డుపై మహిళల రాస్తా.. దర్శనం తెలియజేస్తున్న మహిళలు..

**-హామీలపై పరిమితమైన అనంతారం రోడ్డు..**

**-ఆదివాసి గిరిజన గ్రామాలపైట ఎందుకో ఇంత వివక్షతఊ కొనసాగుతున్న వివక్ష - సీపీఐ(ఎం)**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి మార్చ్ 10ఊ సింగరే ణిమండల పరిధిలోని పూర్తి గిరిజన గ్రామలైన అనంతారం వెళ్ళు రహదారి నిర్మాణం హామీలకే పరిమతమైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ..2004లో బీటీ రోడ్డు మంజూరైనా కేవలం కంకర రోడ్డువేసి వదలేశారన్నారు. అప్పటి నుండి కంకరతేలిన రోడ్డుపైనే నిత్యం ప్రయాణిస్తూ 8 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతారం, రేగులగూడెం, రామకృష్ణాపురం గ్రామాల ప్రజలు తప్పని సరిగా రోజూ ఈ రహదారిపైనే రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఆ గ్రామాలకు వెళ్లాలంటే రోడ్డు సరిగా లేక ఆటోలు రాక పోవటంతో ప్రజలు ఇబ్బంధులు పడుతున్నారు. ఆ రహదారి మరమ్మతులు చేయాలని అధికారులుకు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇస్తున్నా వారు హామీలు ఇవ్వటం తప్ప అచరణలో చూపటం లేదన్నారు. అనంతారం రహదారిని



పరిశీలిస్తే గిరిజన గ్రామాలపై పాలకులు వివక్షత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ రహదారి బాగుకోసం సీపీఐ(ఎం) ఇప్పటికే గ్రామస్తులను సమీకరించి అందోళనరూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చామన్నారు. ఈరహదారిని ఆర్ అండ్ బీ లేద విశాఖ స్టీల్ డోలమైట్ యాజమాన్యం ద్వారా బీటీ రోడ్డు వేయిస్తామన్నా ప్రజాప్రతినిధులు మాటపై నిలబడలేదన్నారు. ఇప్పటికైనా వైరా ఎమ్మెల్యే ఈ రహదారిపై దృష్టి పెట్టి అనంతారం రైల్వేగేట్ నుండి అనంతారం-చీమలవారిగూడెం- రేగులగూడెం- రామకృష్ణాపురం వరకు బీటి రోడ్డు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.

# నేడు పేరుపల్లి గ్రామపంచాయతీలో భూమి సర్వే నిర్వహించబడుతుంది

**-రైతులు సద్వినియోగం చేసుకోండి.**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చ్10ఊమండల పరిధిలోని పేరుపల్లిలో నేడు బుధవారం పేరుపల్లి పెద్ద చెరువు కింద ఉన్న భూములను సర్వే చేయడానికి సర్వే వస్తునారు రైతులు సకాలంలో వారికి సహకరించి తమ తమ భూములను సర్వే చేసుకోవాల్సిందిగా గ్రామపంచాయతీ సర్పంచ్ రైతులకు తెలియజేస్తున్నారు. ఈ సర్వే నంబర్ లో ఉన్న భూమిని నేడు సర్వే చేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్వే నిర్వహిస్తారు. 292,293,294,352,348,349,283,281,282,278, 271,272,275,269,268,267,261,345 ఈ సర్వే నంబర్లలో ఉన్న రైతులు తప్పనిసరిగా సర్వ్ చేయించుకోగలరని మండల అధికారులు తెలియజేశారు. సర్వేయర్ ఫోన్ నెంబర్ 9866131427..

# అధ్వానంగా పల్లె ప్రకృతి వనాలు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడానికి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇవి 19,472 గ్రామాల్లో, రమా రమి116 కోట్ల రూపాయలతో నిర్మించబడ్డాయి, వీటి నిర్వహణను రెండేళ్ల క్రితం వరకు స్థానిక పంచాయతీ పాలకవర్గాలు,అధికార యంత్రాంగం ఎలాగో నెట్టుకొచ్చాయి.గత రెండేళ్లుగా పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడంతో ఆయా వనాల వైపు కన్నెత్తి చూసిన నాథుడే లేడు.కొన్ని చోట్ల వనాలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది.మరికొన్ని ప్రదేశాల్లో రక్షణలేక పశువులు సంచరిస్తున్నాయి. రూ.కోట్ల ప్రజాధనం వృధా.- ప్రకృతి వనాలకు లభ్యతను బట్టి అరెకరం నుంచి పదేకరాల వరకు స్థలాలు కేటాయించారు.చిన్నవాటిలో 2 నుంచి4 వేలు పెద్ద వనాల్లో సుమారు 20 వేల మొక్కల వరకు నాటించారు.ఇందుకోసం రూ.2 నుంచి6 లక్షల వరకు నిధులను ప్రభుత్వం వెచ్చించింది.వాటి నిర్వహణకు సంబంధించి కూలీల ఖర్చులను ఉపాధి హామీ పథకం ద్వారా మళ్లించారు.ఇంతవరకు బాగానే ఉన్నా, గత రెండేళ్లగా వనాల నిర్వహణ తీసికట్టుగా మారింది.ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా దాదాపు ఇదే పరిస్థితి.బోడును తలపించేలా. రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలపై పట్టింపు లేకపోవడంతో నేడుచాలా చోట్ల బోడు వనాలుగా మారాయి. కొన్నిచోట్లకనీసం పచ్చటి మొక్క కనిపించడం లేదంటేపరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ కోసంవాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసినా ప్రయోజనంలేకుండా పోయింది. ప్రస్తుతం ఎన్నికైన కొత్త పాలకులు వనాల సంరక్షణపై దృష్టి సారించాలనిస్థానికులు కోరుకుంటున్నారు.ఇవి బోర్డులకే పరిమితమైవ నమంతా ఎండిన మొక్కలు దర్శనమిస్తుండగా అధ్వానంగా మారిన ప్రకృతి వనాలనువినియోగంలోకి తీసుకురావాలని గ్రామీణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఎండిన మొక్కలతో -బోడును తలపిస్తున్న వైనంతొ ఆహ్లాదకర వాతావరణం కరువైంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జిల్లాగ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త అధ్వర్యంలో ప్రతీ పంచాయతీలో పల్లె ప్రకృతి వనాలను అభివృద్ధికర వాతావరణాన్ని





కల్పించాలనే ఉద్దేశంతో. ఏర్పాటు చేసినవి అధ్వానంగా మారాయి. వినియోగంలోకి తీసుకురావాలి.ప్రకృతి వనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే.. పచ్చటిపార్కులుగా కళకళలాడ తాయి.పల్లె ప్రకృతి వనాల్లో వివిధ రకాల,పూల, పండ్ల, ఔషధ,నిత్యావసర మొక్కలు ఉన్నాయి. వనాల్లో వాకింగ్ ట్రాక్‌లు, బెంచీలు, పిల్లల ఆట సామగ్రి కూడా ఉన్నాయి.చెత్త, చెదారంతో నిండిపోయి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం పంచటం లేదు పల్లె ప్రకృతి వనాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ఎప్పుడూ పచ్చదనంతో కళకళలాడాల్సిన ప్రకృతి వనాలు ఇప్పుడు ఎండిపోయి నిర్జీవంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత సర్పంచ్‌లు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు సరైన సంరక్షణ తీసుకుంటే పల్లె ప్రకృతి వనాలు మహావనంలా మారతాయి.గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించే లక్ష్యంతో తీరొక్క చెట్లతో వీటిని ఏర్పాటు చేశారు ప్రస్తుతం ఎక్కువ చోట్ల పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కలు, పిల్లల ఆట వస్తువులతో బృందావనాలను తలపించాల్సినవి ఇప్పుడు మందుబాబులకు అడ్డాగా మారాయి.,పేకాట రాయుళ్లకు ఇవి సురక్షిత స్థావరాలుగా ఉపయోగపడుతున్నాయి.వీటిల్లో ఎక్కడ చూసినా మద్యం సీసాలు, సిగరెట్ ప్యాకెట్లే దర్శనమిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం కోసం ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే.. ప్రస్తుతం అవి'మద్యం వనాలుగామారాయి అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనంతో నిర్మించిన పల్లె ప్రకృతి వనాలను సంరక్షించాలని ప్రజలు వేడుకుంటున్నారు.-- "ఏనిగండ్ల శ్రీనివాస్ రావు" సీనియర్ జర్నలిస్ట్.

# పేరుపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల..

**పారిశుద్య కార్మికులు సర్పంచ్ అధికారులు పాల్గొన్నారు.**






**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 10ఊ మండల పరిధిలో పేరుపల్లి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం పేరుపల్లి గ్రామపం చాయతీలోని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి స్మశాన వాటిక వరకు శుభ్రం చేయటం జరిగింది.హై స్కూల్ గ్రౌం డ్ లోపల కూడా శుభ్రం చేయడం జరిగినదని సర్పంచ్ తెలియజేశారు.

# ప్రజాధనాన్ని వృధా చేయవద్దు

**- మున్సిపాలిటీ వాహనాల మరమ్మతులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు ఏం డి కమల్ పాషా .**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మంగళవారం నాడు సత్తుపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జేసీబీ గత కొన్ని రోజుల క్రితం పని చేయక పాడైపోయింది దాని మరమ్మత్తు చేపీయకుండా ఉపయోగానికి రాకుండా పక్కన పెట్టేసినారు అది గమనించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కమల్ పాషా ఈ జెసిబి అనేది ప్రజల ధనంతో కొన్నది ప్రజల ధనాన్ని వృధా చేయటం మంచి పద్ధతి కాదు అని ఆ జెసిబి నీ స్వయంగా దగ్గరుండి మరమ్మత్తులను పరిశీలించి కంపెనీ ప్రతినిధులు వచ్చి మున్సిపాలిటీ జేసీబీ కి రిపేరు చేస్తున్న సమయంలో ఆయన అక్కడే ఉండి పనులను పర్యవేక్షించారు. వాహనం త్వరగా అందుబాటులోకి వచ్చేలా చూడాలని మెకానిక్లకు సూచించారు. దీనితోపాటుగా చాలా కాలంగా రిపేర్ లో ఉండి మూలన పడిన మున్సిపల్ ట్రాక్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల పనులకు ఆటంకం కలగకుండా ఈ వాహనాలన్నింటికీ వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను కోరారు.



మున్సిపల్ ఆస్తులైన ఈ వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని, ప్రజా ధనం వృధా కాకుండా ఎప్పటికప్పుడు మెయింటెనెన్స్ చేయించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పట్టణ పారిశుధ్యం మరియు అభివృద్ధి పనుల్లో కీలకమైన వాహనాలు మొరాయించడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఈ తనిఖీ నిర్వహించడం జరిగింది..

# చిన్నవాడు-చిత్ర పిడుగు..

**--నితిన్ ను అభినందించిన ఏంఈఓ అబ్రహం**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ప్రభుత్వ పాఠశాల కావచ్చు లేదా ప్రైవేటు పాఠశాల కావచ్చు విద్యార్థులకు బోధించే ఉపాధ్యా యుని బట్టి పిల్లలకు తెలివితేటలు వస్తాయని 2వ తరగతి చదువుతున్న నితిన్ నిరూపిం చినాడు. మండల పరిధిలోని అన్నవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న రెండవ తరగతి విద్యార్థి నితిన్ తెలివితేటలను చూసి అందరూ ఆశ్చర్య పోయారు.పాఠశాలకు మంగళవారం విజిట్ కు వచ్చిన మండల విద్యాధికారి అబ్రహం సమక్షంలోనే తన తెలివితేటలను నితిన్ ప్రదర్శించాడు.వివరాలు ఇలా వున్నాయి.అన్నవరం ప్రాథమిక పాఠశాలల్లో 2వ తరగతి చదువుతున్న నితిన్ ప్రపంచంలో వున్న దేశాలు వాటి రాజదానులు,భారత దేశంలో వున్న రాష్ట్రాల రాజధానులను కంఠపథంగా చెప్పిశీడశీ వల్ల హౌరానిపించుకున్నాడు.వాటి తో పాటు తెలంగాణలో వున్న జిల్లాల పేర్లను అవలీలలుగా చెప్పిన నితిన్ కు తన తల్లి శిల్ప ప్రోత్సాహం, ఉపాధ్యాయుల బోధన క్రమశిక్షణతో నేర్చుకోవడం వల్ల పిల్లలకు అభివృద్ధి అవుతారని 7 సంవత్సరాల పిల్లవాడు ఈ విధంగా నేర్చుకోవడం చాలా గొప్ప విషయం అని చిన్నవాడైన నితిన్ చిత్రపిడుగని ఏం ఈ ఓ అబ్రహం అభివర్ణించారు.ఈ సందర్భంగా నితిన్ ను గ్రామ సర్పంచ్ నాగరాజు, ఉపాధ్యాయులు అచ్యుత్ రావు,బాల యేసు,గ్రామస్తులు నరేష్ తో పాటు పలువురి అభినందించారు.

# బాల్ బ్యాడ్మింటన్ కోచ్ లింగయ్యకు ఆర్థిక వితరణ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాల్ బ్యాట్మెంటన్ కోచ్ అమరేశి లింగయ్య కు టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ముష్టికుంట్ల గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు లు పదివేల రూపాయలు మంగళవారం ఆర్థిక వితరణ గావించారు. మెరుగైన వైద్య చికిత్స పొంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షుడు బోయినపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు, బోయినపల్లి మురళి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రానించాలి

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే









కల్లూరు మార్చి 10 (సూర్య న్యూస్)

మహిళలు అన్ని రంగాల్లో రానించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షులు దోసపాటి సంధ్యారాణి ఆధ్వర్యంలో కల్లూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రానించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ,మహిళల అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో అధిక శాతం మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. 20 వార్డుల్లో ఉన్న మున్సిపాలిటీలో 12వార్డుల్లో మహిళలకు కేటాయించడం జరిగిందని, రాజకీయంగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే శారు.ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు అతిధులు మాట్లాడారు. మహిళలు సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించి, ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు చీరలు బహూకరించారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలుసేవ కార్యక్రమాల్లో దివ్యాంగులకు వీల్ చైర్లు ఎమ్మెల్యే అందించారు. మహిళా దినోత్సవంలో పాల్గొన్న అతిథులను ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ దరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, సిడిపిఓ నిర్మల జ్యోతి, ఎంఈఓ నివేదిత, పెద్దకోరుకొండి సర్పంచ్ దేవరపల్లి నాగమణి, పేరువంచ సర్పంచ్ కీసర నిర్మలా మోహన్ రెడ్డి, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పోరాటంతోనే భూదాన్ బాధితులకు ఇళ్ల పట్టాలు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన బాధితులకు భారతీయ జనతా పార్టీ అండగా నిలిచింది. ఈ అంశంపై బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ఖమ్మంలోనే మకాం వేసి బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం కొనసాగించారు. సుమారు 15 రోజుల క్రితం ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా భారీ పోలీసు బలగాల మధ్య ఇళ్లను కూల్చివేయడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే దేవకి వాసుదేవరావు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు మద్దతుగా నిలిచారు. ఇళ్ల కూల్చివేత తీరును తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు , ఎంపీ ఈటల రాజేందర్ ను అక్కడికి తీసుకువచ్చి బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా జాతీయ ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లకు ఫిర్యాదు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ క్రమంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అలాగే అంబేద్కర్ భవనంలో ఆశ్రయం పొందుతున్న భూదాన్ బాధితులకు భోజన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు.బీజేపీ నాయకులు పలు మార్లు రోడ్డెక్కి ఆందోళనలు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటాల నేపథ్యంలో ప్రభుత్వం వెలుగుమట్ల బాధితులకు అక్కడే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది.అదేవిధంగా మొత్తం 62 ఎకరాల భూదాన్ భూమిలో ఆక్రమణకు గురైన 30 ఎకరాల భూమిని కూడా వెలికితీసి.. ఇందుకు మా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.బీజేపీ చేసిన నిరంతర పోరాట ఫలితంగానే భూదాన్ బాధితులకు ఇళ్ల పట్టాలు సాధ్య మయ్యాయని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు పేర్కొన్నారు.

# శునకాలకు అంత్య క్రియలు నిర్వహించి జంతు ప్రేమను చాటిన అన్నం

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

చనిపోయిన, గుర్తు తెలియని మృత దేహాలకు అంత్య క్రియలు నిర్వహించడం కాకుండా చనిపోయిన జంతువుల పై కూడా తమ ప్రేమను చాటి చనిపోయిన శునకానికి అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు అంత్య క్రియలు నిర్వహించారు.హైదరాబాద్ మల్కాజ్గిరి కట్ట మైసమ్మ గుడి ప్రాంతానికి చెందిన బారువ సుమిత్ 37 సంవత్సరాలుఅతని తల్లి ఉమా గత పది సంవత్సరాలుగా వీధి సునకాలకు అమ్మగా అన్నం వండుకొని గుడి దగ్గర శునకాలకు ఆకలి తీరుస్తూ దానిలో భాగంగానే ఒక వీధి స్వర్గానికి ప్రభువని అని పేరు పెట్టి ఆ సొనకానికి 14 సంవత్సరాల వయసు లో అనారోగ్యం పాలు కాగా రెండు ప్రైవేటు పశు వైద్యశాలల్లో సుమారు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి చూయించారు. ఇంకా తీవ్రమైన అనారోగ్యం ఉండగా ఖమ్మం నగరానికి చెందిన ఎనిమల్ నేచర్ ఆశ్రమం అధ్యక్షురాలు మేకల పద్మ గురించి తెలుసుకొని రెండు డిజార్డు ఓల్డ్ ఏజ్ సునకాలను హైదరాబాదు నుండి ఖమ్మం తీసుకొచ్చి సునకాల ఆశ్రమ నిర్వాహకురాలైన మేకల పద్మ కి అప్పగించి వెళ్ళినారు. మేకల పద్మ ఈ శునకాలకు వైద్య సేవలు అందించి ఆకలి తీర్చి గత కొన్ని రోజులుగా సేవలందిస్తూ ఉన్నారు.



హైదరాబాదు నుండి అప్పగించిన బ్రౌని శునకం మృతి చెందగా ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి మేకల పద్మ సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ వెంటనే స్పందించి మృతి చెందిన బ్రౌనీ ను మూగజీవుల ఆశ్రమ నిర్వాహకుల సమక్షంలో స్వాధీనం చేసుకొని శు నకానికి పసుపు కుంకుమ పూలదండలతో గౌరవించి అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దహన సంస్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు మూగజీవుల ఆశ్రమ నిర్వాహకురాలు మేకల పద్మ , తోటి శునకాలు కూడా ఈ అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొనటడం విశేషం.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన

## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



ఖమ్మం నగరం లోని సావిత్రిబాయి పూలే ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపకులు పెల్లూరి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత కొరిపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పూలే విగ్రహాలకు పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు, ఆడపిల్లల చదువుల కోసం ఎంతో తపించి అవమానాలు సైతం భరించి అట్టడుగు వర్గాల మహిళల అభివృద్ధి కోసం జీవిత కాలం అంతా అలుపెరుగని పోరాటం చేసిన ఉత్తమ ఉపాధ్యాయురాలు ఆదర్శ మహిళ భారత దేశ ముద్దుబిడ్డ మొదటి తరం మహిళా ఉపాధ్యాయులుగా మహిళా లోకానికే వన్నెతెచ్చిన మానవత మూర్తి భవించిన ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ప్రతి సృష్టి మూలాధారణ మహిళ విద్యతో మానవ సమాజ వికాసం అన్న సూత్రాన్ని ఎలుగెత్తి సాటి స్త్రీల కోసం వాడ వాడలా బడులను నెలకొల్పి చదువు నేర్పించిన సావిత్రిబాయి పూలే కి వందనాలు నీరాజనాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు మహిళా నాయకురాలు రాణి సంధ్య ఉమా భాస్కర్ రెడ్డి వెంకటేష్ రవికుమార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# INTSO లెవెల్ -2 పరీక్షలలో మొదటి స్థానం సాధించిన నిపూరస్వి

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

శ్రీ చైతన్య స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో చదువుతున్న ఆరో తరగతి విద్యార్థిని నిపూరస్వి INTSO లెవెల్–2 పరీక్షల్లో మొదటి స్థానం సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ శ్రీవిద్య మేడం గారు చేతుల మీదుగా నిపూరస్వి కి ట్యాబ్ బహుమతిగా అందజేశారు. అలాగే ప్రతిభ కనబరిచిన మరికొంతమంది విద్యార్థులకు స్మార్ట్ వాచ్లు మరియు వివిధ రకాల కన్సొలేషన్ బహుమతులు కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీ విద్య ఏజీఎం చేతన్ ,ప్రిన్సిపల్ నీరజ, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు,హై స్కూల్ డీన్ ఉమా, ఉపాధ్యాయులు,విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



